RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

సంపుటి : 28 | సంచిక :129 | హైదరాబాద్ | మంగళవారం,జూన్ 17, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్ BA. L.L.B., M.C.J. వుదయం ఎడిటర్

సెల్: 9247698676


గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ కొందరికే చుట్టంగా మారింది

మొదటి రోజు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని భారాస నేతలు కుట్ర చేశారు.

భారాస ప్రభుత్వం పదేళ్లలో రుణమాఫీ చేయలేకపోతే మేం ఆరు నెలల్లోనే చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

## రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో

# 'రైతునేస్తం'





### రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు చేశాం: రేవంత్‌రెడ్డి

రంగారెడ్డి

గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ కొందరికే చుట్టంగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటి రోజు నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని భారాస నేతలు కుట్ర చేశారని మండిపడ్డారు. ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. భారాస ప్రభుత్వం పదేళ్లలో రుణమాఫీ చేయలేకపోతే మేం ఆరు నెలల్లోనే చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ - మిగతా3లో



## భయంతో చచ్చిపోతున్నాం

- భారతీయుల తరలింపునకు కేంద్రం ఆపరేషన్!
- ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న వేళ ఇరాన్‌లో విదేశీయుల తరలింపునకు ఆ దేశ అధికారులు అనుమతి
- ఇరాన్‌లో సుమారు పదివేల మంది భారతీయులు ఉన్నట్టు తెలుస్తోంది
- ఆపరేషన్ పేరుతో ఖరారు చేయాల్సి ఉన్నట్టు సమాచారం.



## మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం

- 140 కోట్ల భారతీయులకు దక్కిన గౌరవం
- 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3' ప్రధానం
- ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం.



## రెండు విడతల్లో కుల-జనగణన

- ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జనగణనపై గెజిట్ విడుదల
- జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లడఖ్‌లో.. 2026 అక్టోబర్ 1 నాటికి కుల జనగణన ముగియనుంది.
- మిగతా రాష్ట్రాల్లో 2027మార్చి 1నాటికి జనగణన పూర్తి
- 15 ఏళ్ల తర్వాత దేశంలో జన గణన
- పౌరులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వీయ గణనను కూడా ఎంచుకోవచ్చు

## వైద్య కళాశాలల్లో పూర్తి స్థాయి వసతులు ఉండాలి

- వైద్య కళాశాలల పనులపై కార్యాచరణ ప్రణాళిక
- కళాశాలల్లో క్షేత్ర స్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ
- మూడేళ్లలో అన్ని కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో ఉండాలి
- నర్సింగ్ కళాశాలల్లో ఆప్షనల్‌గా జపనీస్ ఉండాలి...
- వైద్యారోగ్య సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్:

రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ ప్రతి కళాశాలను సందర్శించి అక్కడ ఏం అవసరాలు ఉన్నాయి... ఎంత మేర నిధులు కావాలి.. తక్షణమే పూర్తి చేయాల్సిన పనులు... ప్రభుత్వపరంగా అందించాల్సిన సహాయం తదితర వివరాలతో నివేదికను సమర్పించాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని 34 వైద్య కళాశాలల్లో పూర్తి స్థాయి వసతులు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అన్ని కళాశాలల్లో మూడేళ్లలోగా వసతుల నిర్మాణం పూర్తి అవ్వాలని నిర్దేశించారు. ప్రతి కళాశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు అధికారుల కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించారు. వైద్య కళాశాలల అవసరాలు, నిధుల వివరాలతో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీల భర్తీ, సిబ్బంది ప్రమోషన్లపై చర్చించారు. అనుబంధ ఆస్పత్రుల్లో - మిగతా3లో



## నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం

- వెల్లడించిన ఆస్పత్రి వర్గాలు
- అనారోగ్య సమస్యలతో ఆదివారం ఆమె దిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే
- ప్రస్తుతం ఆమె ఆరోగ్యపరిస్థితిని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ వెల్లడి


## అధిష్టానంతో సంప్రదించకుండా ప్రకటనలు చేయొద్దు



- మంత్రి పొంగులేటిపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీరియస్
- కేబినెట్ అంశాలను ముందుగానే మీడియాతో మాట్లాడితే ఎలా అంటూ మండిపడ్డారు
- ఒకరి మంత్రిత్వ శాఖపై మరొకరు మాట్లాడటమేంటి

హైదరాబాద్

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఆదివారం పొంగులేటి ప్రకటన చేశారు. ఈ విషయంలోనే పొంగులేటిపై పీసీసీ చీఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల అంశంతో ముడిపడిన ఎన్నికలపై పొంగులేటి ప్రకటనను టీపీసీసీ చీఫ్ తప్పుబట్టారు. కేబినెట్ అంశాలను ముందుగానే మీడియాతో మాట్లాడితే ఎలా అంటూ మండిపడ్డారు. ఒకరి మంత్రిత్వ శాఖపై మరొకరు మాట్లాడటమేంటని ప్రశ్నించారు. - మిగతా3లో



## ఆ వంతెన ప్రమాదకరమని ముందే హెచ్చరించాం

- సీఎం దేవేంద్ర ఫడణవీస్
- దీని తీవ్రత గురించి తెలియక పర్యటకులు దానిపైకి వెల్లి ఉంటారు
- తుప్పు పట్టిన వంతెన బరువు ఆపలేక కూలిపోయింది
- అయితే.. కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

## నా అరెస్ట్ తప్పదు.. ఎవర్నీ వదలను..

- తెలంగాణ కోసం అనేక సార్లు జైలుకు వెల్లిన వ్యక్తిని
- ఫార్ములా ఈ-రేస్ అంశం నాలుగు గోడల మధ్య నన్ను విచారించడం కాదు
- అసెంబ్లీ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు చర్చిద్దామని సవాల్
- చర్చించే దమ్ము, ధైర్యం లేక రేవంత్ రెడ్డి పారిపోయారు
- వారం కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరైన సమాధానాలు చెప్పారు.



హైదరాబాద్

తెలంగాణ కోసం అనేక సార్లు జైలుకు వెల్లిన వ్యక్తిని తాను అన్నారు. ఫార్ములా ఈ-రేస్ అంశం నాలుగు గోడల మధ్య నన్ను విచారించడం కాదన్నారు. అసెంబ్లీ - మిగతా3లో


# సంపాదకీయం

## పేదరికం తగ్గింది అంకెల్లోనే!

ప్రజలకు ఆకలి కోసం అన్నం, కాలక్షేపం కోసం తమాషాలు చూపెట్టండి. వాళ్లు ఎప్పటికీ మీ ప్రజా వ్యతిరేక పాలనను ప్రతిఘటించరు, తిరుగుబాటు చేయరు' అని క్రీస్తుశకం రెండవ శతాబ్దానికి చెందిన డెసిమస్ జునియర్ జువెనెయిల్స్ చేసిన హెచ్చరిక. ఇది తమాషాగానే అనిపించవచ్చు. కానీ ఇది ఈనాటికీ పరిపాలకులు తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నారు. డెసిమస్ జునియస్ జువెనెయిల్స్ ఆనాటి రోమ్ సామ్రాజ్యంలో ఒక కవి. ఆయన తమాషా కవి. ఆయన రాసిన కవితల పుస్తకం పేరు కూడా 'సెటైర్స్. కొంత మంది కవులు పది కవితలు రాసినా చరిత్రలో నిలిచిపోతారు. చాలా మందికి ఆయన చెప్పిన రెండు చిన్నపదాలు, వాటిని నేను తెలుగు కోసం విస్తరించి రాశాను. అవి "గివ్‌దెమ్ బ్రెడ్ అండ్ సర్కస్, అండ్ దేవిల్ నెవర్ రివోల్ట్" అంటే ఒక రెండు చిన్న వాక్యాలతో కొన్ని వేల పేజీల సారాంశాన్ని ఇమిడ్చాడు. అప్పటి నుంచి చాలా మంది రాజులు, చక్రవర్తులు ఇటువంటి విధానాలనే అవలంబిస్తున్నారు. ప్రజలు కూడా కొన్ని సార్లు ఇటువంటి కుటిల ఆలోచనలకు, విధానాలను లొంగిపోతున్నారు. దానితో సమాజంలో సంక్షోభం (%జతీఱంఱం ంశీ-షఱవ్ఎ%) మరింత పెరిగి తీర్చలేని సమస్యలను సృష్టిస్తోంది. కోట్లాది మంది ప్రజలను ఇంకా ఎన్నో కష్టాల పాలు చేస్తున్నది. ప్రస్తుతం మన దేశంలో అదే జరుగుతున్నది. సమాజం పైకి కనిపించినంత సంతోషంగా, ప్రశాంతంగా లేదు. సముద్రంలో శక్తివంతమైన బడబాగ్ని దాగి ఉన్నట్టే ప్రజల్లో ఎంతో ఆవేదన, ఆవేశం దాగి ఉన్నవి. అయితే అవేవి వాళ్ల ఆలోచనల్లో రాకుండా చేయడానికి అంది వచ్చిన టెక్నాలజీని, రంగు రంగుల మాయా ప్రపంచాన్ని, జీవితాలే ఒక సర్కస్‌గా ఈ సమాజం, పాలకులు తయారు చేస్తున్నారు. ఆ తర్వాత వారేమీ చెప్పినా, ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా, ప్రసారం చేసినా ప్రజల్లో చలనం లేదు. అది ఎంతటి విషాదమైనా క్షణాల్లో మరిచిపోగలిగే అపహాస్యమైన హాస్యాలతో కూడిన వినోదాలను ప్రజలకు వడ్డిస్తున్నారు.

నిన్నటి ఘోరమైన విమాన ప్రమాదాన్ని కూడా మనం ఒకటి, రెండు రోజుల్లో మరిచిపోగలం. ఎందుకంటే మన ముందు మాయా ప్రపంచం సృష్టించిన సర్కస్ ఉన్నది. ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటే, ఇటీవల ప్రపంచ బ్యాంకు ఒక నివేదికను తయారు చేసి మన మీద వదిలింది. మన దేశంలో 2011 12 సంవత్సరంలో 27.1 శాతంగా ఉన్న ఘోర కరువు 2022 23 వచ్చే సరికి అది 5.3 శాతానికి తగ్గిపోయింది. ఇది సంతోషకరమైన వార్తే. అయితే ఇది నిజమేనా? మన కళ్ళ ముందున్న పరిస్థితులు దానికి సాక్షంగా ఉన్నాయా? అనేది మనం పరిశీలించాలి. చాలామంది దాని నిజానిజాలు తేల్చడానికి ఉత్సాహం చూపడం లేదు. చాలా మంది మేధావులు మౌనంగా ఉన్నారు. ప్రజల విషయానికొస్తే, అది వాళ్ల దృష్టిలో కూడా లేదు. కొద్ది మంది, కొన్ని మీడియా సంస్థలు ఈ విషయాన్ని కొంత చర్చచేసే ప్రయత్నం చేశాయి, చేస్తున్నాయి. అందరికి అందరూ సర్కస్‌లో లేరు, మాయా తెరలు కప్పుకొని జీవించడం లేదు. వాస్తవ లోకంలో సత్యాన్వేషణలో ఉన్నారు.

# ఇట్లు భాషా సేవకుడు..




పండితుల సొత్తుగా భావించబడే సాహిత్యాన్ని ప్రజాపరం చేయాలనే లక్ష్యంతో, లక్ష్య సిద్ధి కోసం యావజ్జీవం పాటుపడ్డారు తిరుమల రామచంద్ర. తెలుగు సాహిత్యంలో పత్రికా రంగాలలో ఆయన ప్రాతః స్మరణీయులు. ప్రాకృత, సంస్కృతాంధ్ర సారస్వతాల్లో నిష్ణాతునిగా, ద్రావిడ భాషల పరిశోధకునిగా విశిష్ట సేవలందించారు. స్వాతంత్ర్య సమర యోధునిగా, మద్రాసు కుట్రకేసులో ముద్దాయిగా స్వాతంత్ర్య పోరాట కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. సరళమైన, సలక్షణమైన, సహజ సుందరమైన తెలుగు భాషకు పట్టంకట్టి, భావి తరాలకు ముఖ్యంగా పత్రికా రచయితలకు మార్గదర్శకు లయ్యారు. తిరుమల రామచంద్ర స్వయాన వరిష్ఠ పత్రికా రచయిత మాత్రమే కాదు, జగమెరిగిన పండితులు, పరిశోధకులు, విమర్శకులు, బహు భాషావేత్త, బహు గ్రంథకర్త, పత్రికా రచయితగా ఆయన చేసిన భాషాసేవ అనన్య సామాన్యం. మాతృభాష తెలుగుతో పాటు కన్నడ, తమిళ, సంస్కృతం, ప్రాకృతాది భాషల్లో ప్రావీణ్యం కలిగిన బహు భాషావేత్త. రకరకాల వృత్తులు చేసి, వివిధ అనుభవాలు సంపాదించి విస్తృత లోకానుభవ శాలి ఐన రామచంద్ర తనను తాను వినమ్రంగా భాషా సేవకుడు అని అభివర్ణించు కునేవారు. బిరుదులు, అవార్డులు, గౌరవ డాక్టరేట్లు ఎన్ని వరించినా కలకత్తా సర్వభాషా పత్రకార్ సమ్మేళనంలో స్వీకరించిన "పత్రకార్ శిరోమణి" అనే బిరుదొక్కటే తమ పేరు ముందు రాసుకోడానికి ఇష్టపడేవారు. లాహోర్ విశ్వవిద్యాలయ గ్రంథాలయంలో ఏడాదిపాటు పనిచేసి తెలుగు, కన్నడ, తమిళ, మళయాల తాళపత్ర గ్రంథాలు వెయ్యింటికి వివరణ సూచీ తయారు చేశారు. అనంతపురం జిల్లా ధర్మవరం తాలూకా రేగటిపల్లె లో 1913, జూన్ 17న జన్మించిన రామచంద్ర హంపీ శిథిలాలలోని గ్రామమైన కమలాపురంలో తన బాల్యం గడిపారు. ఆయన విజయనగర సామ్రాజ్యంలో నివసించిన తాతాచార్యుల వంశీయులు. సంస్కృత భాష, శాస్త్రాలను గురు శుశ్రూష చేసి నేర్చుకోవడం ప్రారంభించాక కారణాంతరాల వల్ల తిరుపతిలోని కళాశాలలో చేరారు. తెలుగు, సంస్కృతాలలో విద్వాన్‌గా, హిందీలో ప్రభాకరగా పట్టాలు పొందారు. స్వాతంత్ర్య సమర యోధునిగా మద్రాసు కుట్ర కేసులో ముద్దాయిగా స్వాతంత్ర్య సమరంలో పాలుపంచు కున్నారు. తిరుపతిలో చదువు తున్నపుడు సత్యాగ్రహంలో పాల్గొని ఏడాది జైలు శిక్ష అనుభవించారు. సహాయ నిరాకరణ సభల కోసం మార్చింగ్ సాంగ్స్ రాశారు. ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో సైన్యంలో హవల్దార్ గుమాస్తాగా ఆఫ్ఘనిస్థాన్, బెలూచిస్థాన్, సరిహద్దుల్లో పని చేశారు. ఆ ఉద్యోగాన్ని ఆత్మ గౌరవానికి భంగం కలిగిన కారణంగా విడిచి పెట్టిన రామచంద్ర ఆ సమయంలోనే ఉత్తర భారత దేశంలో విస్తృతమైన పర్యటన చేశారు. ఉమ్మడి పంజాబులో భాగమైన లాహోర్ పట్టణంలో కొందరు మహా పండితులను, పంజాబు పల్లెల్లో భారతీయ గ్రామీణ జీవితం, మొహెంజదారో, హరప్పా ప్రాంతాల్లో ప్రాచీన నాగరికతా చిహ్నాలను దర్శించారు. వేటూరి ప్రభాకర శాస్త్రికి ఏకలవ్య శిష్యునిగా చెప్పుకున్న తిరుమల రామచంద్ర, విద్వాన్ విశ్వం వంటి సహాధ్యాయులతో పనిచేశారు. అనంతరం ఢిల్లీ వచ్చి డెయిలీ టెలిగ్రాఫ్ ఆంగ్ల పత్రికలో చేరి పాత్రికేయ వృత్తిలో స్థిరపడ్డారు. 1944 లో పత్రికా రంగంలో పనిచేశారు. తొలుత తెలంగాణ పత్రికలో పనిచేసి తర్వాత మీజాన్ లో చేరి ఆ పత్రిక సంపాదకుడు అడవి బాపిరాజు శిష్యరికంలో రాటుదేలారు. సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల దంపతులతో ఏర్పడిన సాన్నిహిత్యంతో సోషలిష్టు భావజాలానికి దగ్గరయ్యారు. ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, హిందుస్తాన్ సమాచార్ లలో వివిధ హోదాలలో పనిచేశారు. భారతి మాసపత్రిక ఇన్ చార్జ్ ఎడిటర్ గా పనిచేసిన కాలంలో దేవరకొండ బాలగంగాధర తిలక్ వ్యాసం ప్రచురించిన కారణంగా తలెత్తిన భేదాభి ప్రాయాలతో రాజీనామా చేశారు. నార్ల వెంకటేశ్వరరావు తో విభేదించి ఆంధ్రప్రభలో ఉద్యోగం వదులు కున్నారు. పరిశోధన అనే ద్వైమాస పత్రికకు సంపాదకత్వం వహించి 1953–1956 మధ్య కాలంలో ప్రచురించారు. రామచంద్ర కొన్ని వందల వ్యాసాలు సమీక్షలు రాశారు. "హైదరాబాద్ నోట్ బుక్" వంటి 15 శీర్షికలు నిర్వహించారు. సత్యాగ్రహ విజయం నాటకం, రణన్నినాదం గీతాన్ని సంస్కృతంలో రాశారు. తిరుమల రామచంద్ర తన 84 ఏళ్ళ జీవితంలో అర్థ శతాబ్ది పత్రికా రచనకే అంకితమైనారు. తెలుగు నాట, భారతావనిలో ప్రసిద్ధులైన కవిపండితులు, కళాకారులు, భాషావేత్తలు, తత్త్వ చింతకులు అయిన ప్రతిభా శాలురు అనేక మందిని ఆయన ఇంటర్వ్యూ చేశారు. సుమారు 50 పుస్తకాల దాకా ఆయన రచనలు అచ్చైనాయి. 'మన లిపి – పుట్టు పూర్వోత్తరాలు' భాషా చరిత్రకే తలమానికం. ఇతర భాషలలో కూడా ఇలాంటి రచన లేదని" ఆంధ్ర విశారద తాపీ ధర్మారావు కితాబు ఇచ్చారు. ఆయన ప్రకటించిన 'లలిత విస్తరం' బౌద్ధ వాఙ్మయం నుంచి ఆధునిక భారతీయ భాషలలో తొలి అనువాదం. మహాయాన బౌద్ధ సంప్రదాయానుసారం రాసిన బుద్ధుని జీవిత చరిత్ర ఇది. భారత దేశంలో మొట్టమొదటి లౌకిక వచనంగా దీన్ని పేర్కొన్నారు. క్షేమేంద్రుడి 'అవధాన కల్పలత'ను కూడా ఆయన అనువదించారు. తెలుగులో వీరిదే తొలి అనువాదం. చిన్నతనం లోనే భారత దేశపు సాంస్కృతిక వైశాల్యాన్ని దర్శించిన రామచంద్ర ఆ కారణంగా తన దృక్పథంలో ఏర్పడ్డ సమ్యక్ దృష్టి, సంస్కృతి పట్ల ప్రేమను జీవితాంతం నిలబెట్టు కున్నారు. నార్ల వెంకటేశ్వరరావుతో విభేదాలు, "భారతి" పత్రికలో ఒక వ్యాసం గురించిన వివాదాలు వంటి సందర్భాల్లో రాజీనామాలు చేసి తన ఆత్మగౌరవాన్ని ప్రదర్శించారు. గాంధీని దర్శించారు. వారితో హరిజనోద్యమంలో పాల్గొన్నారు. ఖద్దరు దుస్తులు కట్టేవారు. నాస్తికునిగా, హేతువాదిగా ప్రకటించుకున్న ఆయనే దేవాలయంలో పూజ చేయడం, ఉన్నవ లక్ష్మీనారాయణ వద్ద సహాయకునిగా పౌరోహిత్యం వంటివి చేశారు. ప్రతి ఉత్తరంలోనూ "ఇట్లు భాషాసేవకుడు తిరుమల రామచంద్ర" అంటూ సంతకం చేసే రామచంద్ర భాషాసేవ లోనే జీవితాన్ని గడిపారు. పత్రకార శిరోమణి, కళా సరస్వతి, మహా మహోపాధ్యాయ తదితర బిరుదులు ఆయనను వరించాయి. 1991లో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, గుంటూరు జిల్లాశాఖ వారిచే అమరజీవి పులుపుల వెంకట శివయ్య సాహితీ సత్కారం, 1993లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం పొందారు. తెలుగు నుడికి బడికట్టి, తెలుగు అక్షర రమ్యతను జగతికి చాటిన పరిశోధన 'రాముడు', సారస్వత 'చంద్రుడు' తిరుమల రామచంద్ర 1997 అక్టోబరు 12న తమ 84వ ఏట హైదరాబాద్ లో చివరి శ్వాస వదిలారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# సారవంతమైన నేలల్ని నిస్సార ఎడారులుగా మార్చుతున్నామా !


నిస్సార భూమికి తిరిగి జీవం పోసే శక్తి మనకు ఉంది. నేలల్ని పునరుద్ధరిస్తే పలు నూతన అవకాశాలు సృష్టించబడతాయి. నేడు అలాంటి అవకాశాలకు ద్వారాలు తెరవాల్సిన సమయం ఆసన్నం అయ్యింది. ఆరోగ్యకర పర్యావరణం మీదనే 50 శాతం ప్రపంచ జిడిపీ ఆధారపడి ఉంటుంది. నేడు ప్రతి ఏట ఈజిప్ట్ దేశమంత భూభాగం క్షీణించిపోతున్నది. దీని వల్ల జీవవైవిధ్యానికి నష్టం వాటిల్లడం, కరువులు పెరగడం, ధరలు పెరగడం, అస్థిరత రాజ్యమేలడం, పౌర సమాజం వలసల స్థానభ్రంశం చెందడం జరుగుతుంది. భూమిని పునరుద్ధరిస్తే ఉత్పాదకత పెరగడం, ఆహార భద్రత సాధించడం, నీటి చక్రాలు బలపడడం, గ్రామీణులకు జీవనోపాధులు పెరగడం జరుగుతుంది. ప్రపంచ ఎడారీకరణ, కరువు వ్యతిరేక దినం : భూ క్షీణత, కరువులు అనేవి అవిభాజ్యమైన అనర్థాలు. వీటి వల్ల ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతుంది, ఆహార ఉత్పత్తులు తగ్గుతాయి, జీవన నాణ్యతకు కోతపడుతుంది, నీటి లభ్యతకు గండి పడుతుంది. నేల క్షీణత, ఎడారీకరణ అనర్థాలను అడ్డుకోవడం, పునరుద్ధరించడం లాంటి అంశాలను చర్చించడానికి ప్రతి ఏట 17 జూన్ రోజున "ప్రపంచ ఎడారీకరణ, కరువు వ్యతిరేక దినం" పాటించాలని 1994లో ఐరాస తీర్మానించడం, 1995 నుంచి పాటించడం జరుగుతున్నది. 2025 ప్రపంచ ఎడారీకరణ, కరువు వ్యతిరేక దినం ఇతివృత్తంగా "భూమిని పునరుద్ధరించడం : అవకాశాల తిరిగి పొందడం" అనబడే అంశాన్ని తీసుకొని కొలంబియాలో సమావేశం నిర్వహిస్తున్నారు. ప్రకృతికి పునాది సారవంతమైన నేల. ఇలాంటి ఆరోగ్యకర భూములను మానవ, ప్రకృతి ప్రమేయాలతో నిస్సారం, నిర్వీర్యం చేయడం జరుగుతోంది. ఇలాంటి నేల క్షీణత మరికొంత కాలం కొనసాగితే శాశ్వతంగా పనికి రాని ఎడారులుగా మారి పోతాయని గమనించాలి. నేల ఎడారీకరణను అడ్డుకోని యెడల రాబోయే 25 ఏండ్లలో 12 శాతం ఆహార ఉత్పత్తులు పడిపోయి 30 శాతం వరకు సరుకుల ధరలు పెరుగుతాయి. హరిత విప్లవంతో ఆహార భద్రత, అటు తర్వాత%౫! ఆహార అభద్రత ఉచ్చులో చిక్కుకున్న భారతంలో వ్యవసాయ ఉత్పత్తులను గణనీయంగా పెంచడానికి 1960ల్లో నార్మన్ బోర్లాంగ్ నాయకత్వంలో "హరిత విప్లవం" రావడం. సాగు దిగుబడులు పెరగడం,

ఆహార భద్రత సాధించడం జరిగినప్పటికీ ఒకే రకమైన వరి, గోధుమ పంటలను దశాబ్దాలుగా పండించడం కారణంగా సారవంతమైన నేలల నాణ్యత క్షీణించడం, ఎడారీకరణ అంచున నిలబడడం జరిగింది. ఇప్పటికే రాజస్థాన్, పంజాబ్, యూపీ, బీహార్, హర్యానా లాంటి రాష్ట్రాల్లో దాదాపు 5 మిలిమన్ హెక్టార్ల వ్యవసాయ నేలలు ఎడారీకరణ అంచున చేరాయి. అవగాహన లేమి, అశాస్త్రీయ సాగు పద్ధతులతో సారవంతమైన నేలలు నిస్సారమై ఎడారి భూములుగా మారడాన్ని నేల ఎడారీకరణ అంటారు. ఎడారీరకణతో కరువుకు విడదీయరాని సంబంధం ఉంటుంది. అడవుల నరికివేత, పశుగ్రాస అధిక వినియోగం, పోడు వ్యవసాయం, రోడ్ల నిర్మాణం, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ, ఒకే రకమైన పంటల్ని ఏండ్ల తరబడి వేయడం లాంటివి కూడా నేల ఎడారీకరణను వేగవంతం చేస్తాయి. ఎడారీరకణలో పేదరికం, ఆకలి చావులు: నేల ఎడారీకరణ సంక్షోభంతో 3 బిలిమన్ల మానవాళి పేదరికంలోకి నెట్టబడడం, ఒక బిలియన్ ప్రజలు ఆకలి చావుల అంచున నిలబడడం జరుగుతున్నది. వ్యవసాయ నేలలకు సారం అందించని యెడల క్రమంగా శుష్క భూములుగా మారుతూదిగుబడులు తగ్గుతూ, కోసుకోలేని ఎడారులుగా మారతాయి. అతిగా కృత్రిమ ఎరువులు వాడడం, విచక్షణారహితంగా రసాయనాలు వాడడం, అధిక నీటిని వినియోగించడం, అతిగా పురుగు మందులు వాడడం, అశాస్త్రీయ సాగు పద్ధతులు లాంటి అంశాల వల్ల తాత్కాలికంగా దిగుబడులు పెరిగినా, క్రమంగా నేలలు నిస్సారమై ఎడారులను తలపిస్తాయి. మానవ కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డలను అందించడానికి సారవంతమైన నేలలు ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. నేల సారాన్ని కాపాడుకుంటూ, నాణ్యమైన మట్టి వాసనను ఆస్వాదిస్తూ, మట్టి మర్యాదను గౌరవిస్తూ, మట్టిలోంచి మాణిక్యాలను పండిద్దాం.


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# మానవతావాది చిలకమర్తి లక్ష్మనరసింహం

సాధారణంగా పుస్తకాలలో చదవడం కన్నా, దృశ్య శ్రవణ రూపంలో చూపిస్తే, వినిపిస్తే, అవలీలగా అందరికీ చేరి, ఎప్పటికీ గుర్తుండి పోతుంది. ఈ విషయాన్ని ఎప్పుడో గ్రహించిన పూర్వీకులు ప్రయోగాత్మకంగా చేసి సఫలీకృతులైనారు. నాటి నాటకాలు, వీధి భాగోతాలు, హరికథలు, బుర్రకథలు, ముఖ్యంగా మన పౌరాణికాలు, ప్రబంధాలు సామాన్య ప్రజలకు అతి సులువుగా అర్థమయ్యేటట్లు చేశారు. అలాంటి ప్రజానాడి తెలిసి తదనుగుణంగా సామెతలు, నుడికారాలు, లోకోక్తులను, జాతీ యాలను తన నాటక రచనలలో చొప్పించి, ఆయా పాత్రల ద్వారా సగటు ప్రేక్షకునికి ఎంతో అనుభూతిని అందచేసిన మహా రచయిత, మానవతా వాది, దాదాపు పాతిక వరకు నాటకాలను సృష్టించిన సంఘ సంస్కర్త, జాతీయ, అంతర్జాతీయ సాహితీ పండితుల మన్ననలను పొందిన మహనీయుడు చిలకమర్తి. చిలకమర్తి లక్ష్మీనరసింహం ( సెప్టెంబరు 26, 1867 – జూన్ 17, 1946) కవి, రచయిత, నాటక కర్త, పాత్రికేయుడు, సంఘ సంస్కరణ వాది, విద్యావేత్త. 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభ కాలంలో తెలుగు సాహిత్యం అభివృద్ధికి, తెలుగు నాట ఆధునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన వారిలో చిలకమర్తి ఒకరు. మహాకవి, కళాప్రపూర్ణ ఆయన బిరుదులు. ఇరవై రెండేళ్ళ వయస్సప్పుడు ఆయన రచించిన "గయోపాఖ్యానం" అనే నాటకం "ప్రతులు లక్ష"కి పైబడి అమ్ముడు పోవట మనేది తెలుగు సాహిత్య చరిత్రలో అరుదైన విషయం. లక్ష్మీ నరసింహం 1867 సెప్టెంబర్ 26 న పశ్చిమ గోదావరి జిల్లా, పెరవలి మండలము లోని ఖండవల్లి గ్రామములో ఒక బ్రాహ్మణ కుటుంబములో వెంకయ్య, రత్నమ్మ దంపతులకు జన్మించారు. ఆయన ప్రాథమిక విద్య వీరవాసరం, నరసాపురం పట్టణాలలో సాగింది. 1889లో రాజమండ్రి హైస్కూలులో పట్టం చేత పట్టుకొన్నారు. 1889 లో రాజమండ్రి ఆర్య పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా చేరారు. తరువాత ఇన్నీసు పేట స్కూలు లోనూ, మునిసిపల్ హైస్కూలు లోనూ విద్యాబోధన సాగించారు. తరువాత ఒక సంవత్సరం "సరస్వతి పత్రిక" సంపాదకునిగా పని చేశారు. ఆపై ఉద్యోగం విరమించి 1899లో హిందూ లోయర్ సెకండరీ స్కూల్ స్థాపించి 9 సంవత్సరాలు నడిపారు. తరువాత ఆ పాఠశాల వీరేశలింగం ఉన్నత పాఠశాలగా మార్చ బడింది. పాఠశాలలో ఉన్నపుడే పద్యాలు వ్రాయడం ప్రారంభించిన లక్ష్మీ నరసింహం ఎన్నో రచనలు చేశారు. "కీచక వధ" ఆయన మొదటి నాటకం. తరువాత ద్రౌపదీ పరిణయం, గయోపాఖ్యానం, శ్రీరామ జననం, సీతా కళ్యాణం, పారిజాతాపహరణం వంటి నాటికలు రచించారు. గయోపాఖ్యానం నాటకంలో "టంగుటూరి ప్రకాశం పంతులు అర్జునుడి వేషం" వేసేవారు. ఆయన వ్రాసిన నవలలలో రామచంద్ర విజయం, హేమలత, అహల్యాబాయి, సుధా శరచ్చంద్రము ముఖ్యమైనవి. సరస్వతి పత్రిక సంపాదకునిగా



ఉన్నపుడు సౌందర్య తిలక, పార్వతీ పరిణయం వ్రాశారు. ఇంకా అనేక రచనలు చేశాడు. అటు తెనుగు సాహిత్య, నాటక రంగాలకు, ఇటు సంఘ సంస్కరణోద్యమానికి మహోన్నత సేవలను అందించిన అపూర్వ వ్యక్తి కళా ప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీ నరసింహం. వీరు రచించిన "గయోపాఖ్యానం" నాటక పద్యాలు, "వందేళ్ళ" నుండి తెలుగు వారి నోట వినిపిస్తూ ఉన్నాయి. నాటక సమాజం ఉన్న ప్రతీ ఊరులోనూ ఈ నాటకాన్ని ప్రదర్శించారు. 1943 నాటికి లక్ష ప్రతులు (కాపీలు) అమ్ముడు పోయినాయి అంటే అది ఎంత గొప్ప రచనో చెప్పకనే తెలుస్తోంది. 1908లో ఒక ప్రెస్ స్థాపించారు. 1916 లో మనోరమ, పత్రిక అనే పత్రిక స్థాపించారు. దీని ద్వారా గణపతి, రాజరత్నము, రఘుకుల చరిత్ర (కాళిదాసు రచన రఘు వంశానికి అనువాదం), సిద్ధార్థ చరిత్ర వంటివి ప్రచురించారు. 21 అధ్యాయాల్లో రాసిన స్వీయ చరిత్రములో, ఆయన జీవిత కృషి మొత్తం వివరించ బడింది. బాల్యం, నర్సాపురంలో చదువు, రాజమండ్రిలో విద్యాభ్యాసం, ఉద్యోగం. గ్రంథరచన, నాటక సమాజం, వివాహం, మండల సభల్లో పాల్గొనడం, రామమోహన పాఠశాల ఏర్పాటు, నిర్వహణ, ఉన్నత పాఠశాల ప్రారంభం, కుటుంబ సమస్యలు, కష్టాలు, టంగుటూరి ప్రకాశం ఇంగ్లండ్ యాత్ర, హితకారిణి సమాజ స్థాపన, అచ్చు యంత్రాన్ని నెలకొల్పడం, భారత జాతీయ కాంగ్రెస్ సభకు హాజరవడం, పత్రికా సంపాదకత్వం, నిర్వహణ %–% యివన్నీ సవివరంగా రాశారు. చిలకమర్తి ఏకసంధాగ్రాహి మాత్రమే కాదు, అద్భుతమైన జ్ఞాపక శక్తి కలిగి, స్వీయ చరిత్రలో, తన జీవిత కాలంలో జరిగిన ఘటనలను, సూక్ష్మాంశాలతో సహా చిత్రించారు. చారిత్రక ఘటనలను సమతూకం తోనూ, వ్యక్తుల గూర్చి రాస్తున్నప్పుడు రాగద్వేషాల కతీతంగా, స్పష్టంగా, క్లుప్తంగా రాశాడు. నిత్యనైమిత్తకాల గూర్చి రాస్తున్నా, వాటినొక అంతర్ దృష్టితో పరికించారు. లక్ష్మీ నరసింహం మొదటి తరం సంఘ సంస్కర్త. 1909 లో సామాజికంగా వెనుక బడిన వర్గాలకోసం ఒక పాఠశాల (రామమోహన పాఠశాల) స్థాపించారు. నిమ్న జాతుల వారి గురించి ప్రత్యేకంగా ఒక పాఠశాలను స్థాపించిన ఘనత ఆంధ్ర దేశంలో చిలకమర్తి వారికి దక్కుతుంది. ఎందుకంటే అంతకు మునుపు ప్రభుత్వంచే నడుప బడుతున్న ఒకటి రెండు పాఠశాలలు తప్ప దళితుల కోసం ప్రత్యేకమైన పాఠశాలలను ఎవరూ స్థాపించ లేదు. కేవలం తన పుస్తకాల నుండి వచ్చిన రాబడితోనే, తన స్వంత ధనంతో ఆ రామమోహన పాఠశాలను 13 సంవత్సరాలు నడిపి హైయ్యర్ ఎలిమెంటరీ స్కూల్ గా చేసారు. బ్రహ్మసమాజం, హితకారిణీ సమాజం వంటి సంస్కరణ దృక్పథం గల సంఘాల కార్య కలాపాలలో పాలు పంచుకొన్నారు. దేశమాత అనే వారపత్రిక ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వ్యాసాలు వ్రాశారు. గాంధీజీ భారత రాజకీయ పటంలోకి రాక మునుపే హరిజన బాలులకు చదువు చెప్పేందుకు " రాజారామోహన రాయి పాఠశాలను " నడిపించి తనలో నిక్షిప్తమై ఉన్న సంస్కరణాభిమానాన్ని చాటి చెప్పారు. ఇన్ని సుగుణాల సమాహారం మన చిలకమర్తి లక్ష్మీనరసింహం. తనకు మార్గదర్శకుడైన వీరేశలింగం పంతులు గారితో కలసి, రాజమహేంద్ర వరంలో హితకారిణీ సంస్థ నడిపించారు. కనుచూపు కోల్పోయినా, పరిస్థితులకు ఎదురొడ్డి నిలచి, పోరాడి, జీవితాంతం తెలుగు సాహిత్య నాటక రంగాలకు, సాంఘిక సంస్కరణలకు తన జీవిత కాలం ధారపోశారు. ఓ సుప్రసిద్ధ నాటక కర్తగా, హాస్య రచయితగా, పద్య, గద్య రత్నాకరుడిగా, నవలా రచయితగా తన రచనలతో సామాజిక ప్రయోజనాన్ని ఆశించి సాధించారు.

"గురజాడ వారి కన్యాశుల్కం, వేదం వారి ప్రతాప రుద్రీయం, శ్రీపాద గారి బొబ్బిలి యుద్ధం, చిలకమర్తి వారి గయోపాఖ్యానం" తెలుగు నాటక మణి రత్నాలు. అనేక తెలుగు పద్య, గద్య రచనలు కావించారు చిలకమర్తి. వీటిలో అత్యధికాధరణలు పొందినవి 'గయోపాఖ్యానం', 'గణపతి'.

1943లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనను కళాప్రపూర్ణ పురస్కారంతో సత్కరించింది. 1946, జూన్ 17న లక్ష్మీనరసింహం మరణించారు.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఈనెల 19న చలో హైదరాబాద్ నీ విజయవంతం చేయండి .

## ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జయశంకర్ జిల్లా సీనియర్ నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ.



భూపాలపల్లి జూన్ 16(వుదయం ప్రతినిధి): ఈనెల 19న హైదరాబాద్ నాగోల్ లోని శుభం కన్వెన్షన్ హాల్ లో వీ . హెచ్. పి ఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు సన్మాన సభ నిర్వహించడం జరుగుతుందని అందుకోసం జిల్లాలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అంబాల చంద్రమౌళి మాదిగ పిలుపునిచ్చారు సోమవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా ఈనెల 19న వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు పెద్ద ఎత్తున సన్మానం చేయబోతున్నారని తమకు సమాజంలో ప్రత్యేక గుర్తింపును తీసుకొని వచ్చి అనేక హక్కులను సాధించి పెట్టిన గౌరవ శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పట్ల కృతజ్ఞత భావంతో వికలాంగులు ఈ సన్మాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వారికి చేయూతనందించాల్సిన బాధ్యత ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకుల మీద ఉంది కనుక మనలో జిల్లా మండల స్థాయిలో ఎదిగిన నాయకులు నాయకురాలు తక్షణమే తమ సొంత గ్రామాలలోని వికలాంగులను సమన్వయం చేసి వాహనం ఏర్పాటు చేసి వారిని పెద్ద ఎత్తున జాగ్రత్తగా హైదరాబాద్ కు తరలించాలని వివిధ మండలాలలో ఇన్చార్జులుగా కొనసాగుతున్న వారు ఫోన్లో ద్వారా తమ సొంత గ్రామాలలోని వికలాంగులను మాట్లాడి హైదరాబాద్కు తరలించే విధంగా అన్ని రకాల బాధ్యతలు తీసుకోవాలని మన లిఅధినేత మంద కృష్ణ మాదిగ గారి మీద ఎంతో అభిమానంతో వికలాంగులు చేస్తున్న సన్మాన సభను విజయవంతం చేయాలని చంద్రమౌళి మాదిగలి పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలోదోర్నాల రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బట్టువిజయకుమార్ మాదిగ

ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులుమేకల రమేష్ మాదిగఎం వై ఎస్ జిల్లా అధ్యక్షులుమంద తిరుపతి మాదిగఎం ఎస్ పి మండల అధ్యక్షులుఎర్ర భద్రయ్య మాదిగఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుసిరిపంగ చంటి మాదిగఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శిఓనపకల కుమార్ మాదిగఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులుఅంతడుపుల చందర్ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు. మరియు దోర్నాల రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై అధికారుల సమన్వయంతో చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా జూన్ 16(వుదయం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన చింతకుంట్ల పోషం సారంగపల్లి గ్రామ శివారులో తన తండ్రి పేరిట గల భూమిని సర్వే చేయించి భూ భారతి ఆన్ లైన్ రికార్డులలో తన పేరు నమోదు చేసి పట్టాదారు వాస పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన నీరటి మల్లేష్ తన తల్లి లేబర్ కార్డు కలిగి ఉండి అనారోగ్య కారణంగా మరణించిందని, తన తల్లికి సంబంధించిన ఉపాధి కూలీ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన ముల్కల్ల ప్రభాకర్ కొనకల్ గ్రామ శివారులోని ఊర చెరువు భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం రామారావు పేట గ్రామానికి చెందిన నూతి శ్రీహరి తనకు సదరం మెడికల్ సర్టిఫికెట్ ఇప్పించి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామానికి చెందిన లగిశెట్టి కమలాకర్ తనకు వారసత్వంగా సంక్రమించిన గ్రామ శివారులోని భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నందున భూమి కొలతలు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన పరకాల అపర్ణ కె. కె. ఓపెన్ కాస్ట్ లో ఆర్ అండ్ ఆర్ దుబ్బగూడెం, పెద్దనపల్లి శివారులో నిర్వాసితులకు కేటాయించిన ప్లాటు, ప్యాకేజీలో అర్హత గల తనకు వర్తింపజేయలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్దు గ్రామానికి చెందిన మేడం వజ్రమ్మ ఒంటరి మహిళ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

**.. ప్రజావాణిలో తహసిల్దార్ కు ఫిర్యాదు**



నిజం సాగర్ జూన్ 16 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుతూ బంజపల్లి గ్రామస్తులు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. గత మూడు సంవత్సరాలుగా పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఈరోజు గ్రామ ప్రతినిధులు నిజాంసాగర్ మండల తహసిల్దార్ గారిని కలిసి, భవనాన్ని త్వరగా పూర్తి చేయాలన్న అభ్యర్థనతో వినతిపత్రాన్ని అందజేశారు.

మూడు సంవత్సరాల క్రితం టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రారంభమైన పంచాయతీ భవన నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదు. ప్రజలు తమ పలు అవసరాలకు సంబంధించి పంచాయతీ కార్యాలయ సేవలు పొందడంలో ఇబ్బందులు పడుతున్నారు. కావున భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలి అని కోరారు. స్పందించిన తహసిల్దార్ ఈ విషయం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో బంజపల్లి గ్రామ అధ్యక్షులు అనీస్ పటేల్, పసుల రాములు, గాండ్ల రమేష్, జమిల్, రాము రాథోడ్, ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి (68) ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా జూన్ 16(వుదయం ప్రతినిధి): సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (68) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధితశాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలనుపెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలనిఅధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ%-% 30 , ఇతర శాఖలకు 38, మొత్తం 68 దరఖస్తులు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూవర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలుతీసుకోవాలని జిల్లా వైద్యాధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూఅధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండలతహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను అంగన్వాడి స్కూల్ లకు పంపించాలి

**సిడిపిఓ రాధికా రెడ్డి**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 16(వుదయం ప్రతినిధి) తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడి స్కూల్ లకు పంపించాలని సిడిపిఓ రాధికా రెడ్డి అన్నారు సోమవారం భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మల్హర్ మండలంలో తాడిచెర్ల 1 తాడిచర్ల 7 అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు దానిలో భాగంగా బడిబాట ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని అన్నారు చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూనే ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రాథమిక విద్యను పిల్లలకు బోధించడం జరుగుతుందని అన్నారు అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్ ను అభివృద్ధి చేసుకొని సరైన పౌష్టికాహారాన్ని పిల్లలకు అందించడం జరుగుతుందని అన్నారు అంగన్వాడి కేంద్రాలలో గోడలపై రంగురంగుల అందమైన చిత్రాలు ఆకట్టుకునే ఆట బొమ్మలతో అంగన్వాడీ కేంద్రాలలు ప్లేస్కూళ్లను తలపించే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు చిన్నారులకు పౌష్టికాహారంతోపాటు ఆటాపాటలతో చదువు కూడా అందించడం జరుగుతుందని ప్రైవేటు, కార్పొరేట్ ప్లేస్కూళ్లలో నర్సరీ, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు కల్పించే సౌకర్యాలన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లోనూ సమకూర్చుతున్నది. దీంతో చిన్నారులు ఆడుతూపాడుతూ చదువుకునే అవకాశం ఉందని గ్రామల ప్రజలు టీచర్లకు సహకరించి ప్రతి ఒక్కరు మీ పిల్లలను అంగన్వాడి స్కూల్ లోకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, తోపాటు అంగన్వాడి టీచర్లు ఆయాలు ప్రజలు పాల్గొన్నారు.

# మన జీవితానికి యోగ యోగ ఎంతో అవసరం




నర్సంపేట జూన్ 16(వుదయం ప్రతినిధి): నర్సంపేట పోస్ట్ ఆఫీస్ సమీపంలోని టాటా ఎ ఐ జి ఇన్సూరెన్స్ ఆఫీస్ నందు వికాస్ తరంగిణి ఆధ్వర్యంలో యోగ సదస్సును నిర్వహించినారు. వికాస తరంగిణి బాధ్యులు రంగనాధ స్వామి మాట్లాడుతు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి మంగళశాషనాలతో జూన్ 21 వరల్డ్ యోగ ధినోత్సవం పురష్కరించుకొని ప్రముఖ యోగ గురువులు శ్రీ ములుక ఐలయ్య ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించినారు. యోగ గురువు ములుక ఐలయ్య మాట్లాడుతు ఆరోగ్య విషయాలు సక్షిప్త యోగాసనాలు సూర్య నమస్కారం, ప్రాణాయమము ఉదయత్ పూర్వము యోగ పై అవగహన కల్పించారు. యోగ ఆసనాలు పాటిస్తే ఆరోగ్యం ధైనందిన జీవనములో ఒత్తిడి లోను కాకుండా ఉండాలని కంటికి కనీసం రాత్రి 7 గంటలు నిద్రపోవాలని పలు అంశాలు చెప్పారు. కార్యక్రమంలో ముస్ముందు శ్రీ విష్ణు పారాయణము వికాస తరంగిణి సభ్యులు మహిళలచే పారాయణం జరిగింది. పహల్గాం ఉగ్ర దాడిలో మరణించిన వారికి మరియు అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికీ రెండు నిముషాలు సంతాప మౌనం పాటించారు. సంస్కార వికాస బాధ్యులు రామానూజా చార్య మాట్లాడుతూ విష్ణు పారాయణం చేయడం వళ్ళ ఉత్వాస నిశ్వాస యోగ క్రియా సాధన జరుగుతుందని చెప్పారు. ఆలయ చైర్మన్ ఎర్ర. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతు ప్రతి మనిషికి యోగ అవసరం దాని ప్రాముఖ్యత విష్టమైనదని చెప్పారు. ఆర్ ఏసేస్ బాధ్యులు ఐలోని మాట్లాడుతు విశ్వ వ్యాప్తంగా భారతీయత పూర్వమే యోగ ఉన్నదని చెప్పారు. బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్యాల వినయ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ మానవ జీవన సరలి కి యోగ ఆసనాలు అవసరం అని మానవ జీవన విధానంలో సనాతన ధర్మం ఎంతో ప్రాముఖ్యమైనదని సనాతన ధర్మం చెట్టు పుట్ట ప్రతిదానిలో దైవత్వాన్ని చూస్తూ ప్రకృతిలో మనం భాగస్వామ్యమని ఆ ప్రకృతిని కాపాడితే మన జీవన విధానానికి ఎలాంటి అవరోధాలు రావని ప్రకృతి రక్షనే ప్రజారక్షన అని తెలిపారు. వికాస తరంగిణి సీనియర్ సభ్యులు చల్ల.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సమిష్టిగా అందరం కలసి చేసే కార్యక్రమాలు ఇంత విజయవంతం అవుతాయని తెలియజేశారు. మహిళ ఆరోగ్య వికాస్ బాధ్యులు కవిత మాట్లాడుతూ యోగ ప్రాణాయామం మాకు ఎంతో ఉపయోగకరంగా ఉందని మేము కూడా యోగా నేర్చుకోవాలని ఆసక్తి ఉందని అనులోమ ఖిమ శ్వాస తీసుకోవడం వళ్ళ శరీరం ఒత్తిడి నియాత్రంచవచు అని తెలిపారు. ముగింపు వేడుకల్లో సట్ల వీరయ్య వడ్డే లక్ష్మీలు హరి భక్తులందరికీ ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమం లో వికాస తరంగిణి సభ్యులు మహిళలు వైఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత రాజ్ కుమార్ తదితర సభ్యులు పాల్గొని కార్యక్రమం ను జయప్రదం చేశారు.

# పాశం యాదగిరిని సన్మానించిన డా.వన్నాల వెంకట రమణ!



హైదరాబాద్, జూన్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కవులు కళాకారులు,రచయితలు,రాజకీయ విశ్లేషకులను తొమ్మిది మందిని ఎంపిక చేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున పురస్కారాలు ప్రకటించి గౌరవించింది.అందులో భాగంగా ప్రభుత్వ పురస్కారం అందుకున్న తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ఉద్యమ కారులు,ప్రముఖ రాజకీయ విశ్లేషకులు,సీనియర్ జర్నలిస్టు,చరిత్రకారులు పాశం యాదగిరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల పారితోషికం,ఫోర్త్ సిటీలో 300 చ.గజాల స్థలం కేటాయించి పురస్కారం అందజేసిన విషయం తెలిసిందే! కాగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల పావని-వెంకట రమణ,తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢింబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత,వన్నాల జతిన్ సాయి లు సోమవారం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిని రాష్ట్ర ప్రభుత్వం సన్మానించడం పట్ల డాక్టర్ వన్నాల వెంకట రమణ,వేముల సదానందం నేతలు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో తొలి,మలి దశలలో అలుపెరుగని పోరాట యోధుడుగా కీర్తింపబడిన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు,సీనియర్ జర్నలిస్టు,చరిత్ర కారులు పాశం యాదగిరికి గడియారం ధరించే అలవాటు లేదు,అంతేకాకుండా విదేశీ వస్తువులను కూడా ఆయన వినియోగించరు అంటే అతిశయోక్తి కాదు,అలాంటి పాశం యాదగిరికి ఈ సందర్భంగా టాటా స్వదేశీ ఉత్పత్తి సంస్థ తయారు చేసిన చేతి గడియారాన్ని డాక్టర్ వన్నాల వెంకట రమణ బహూకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ మేధావులు ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీయాలని డాక్టర్ వన్నాల వెంకట రమణ కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్ జూన్ 16 (వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణంలోని వివిధ వార్డ్ లకు చెందిన సిఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారులకు సోమవారం నారాయణపేట లోని సివిఅర్ భవన్ లో ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్,సీనియర్ నాయకులు వకీల్ సంతోష్,సతీష్ గౌడ్,బోయ శరణప్ప, పట్టణ మహిళా అధ్యక్షురాలు శారద,నాయకులు కుర్వ మనోజ్,యూసఫ్ తాజ్, వెంకుగౌడ్,బండి ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ఆలయంలో చోరీ

హుస్నాబాద్ జూన్ 16(వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు గుట్టపై ఉన్న మల్లన్న ఆలయంలో దొంగలు పడ్డారు. రాత్రి సమయంలో ఆలయం తలుపులకు వేసిన తాళం పగలగొట్టి హుండీలోని నగదును, 15 గ్రాముల వెండిని ఎత్తుకెళ్లారు. ప్రతిరోజు రాత్రి మల్లన్న ఆలయం పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని ఆలయ పూజారి ఐలయ్య, అతని భార్య లక్ష్మి తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటు పడ్డ కొంతమంది జంటలుగా వస్తూ ఆలయ పరిసరాలలో రాత్రివేళ మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని వెల్లడించారు. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు మూడుసార్లు దొంగతనం జరిగిందన్నారు. ఆలయంలో సీసీ కెమెరాలు లేవని తెలిపారు. ఆలయ పరిసరాలలో మద్యం సేవించి మద్యం సీసాలు చిందరవందరగా పడేస్తున్నారన్నారు. ప్రతిరోజు ప్రాణ భయంతోనే ఆలయానికి వచ్చి సేవ చేస్తున్నామని వాపోయారు. రాత్రి వేళలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని కోరారు.





# డైరెక్టర్ పా గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ గౌతమ్ పొట్రు



భద్రాద్రి కొత్తగూడెం జూన్ 16 (వుదయం ప్రతినిధి)సింగరేణి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో నూతన డైరెక్టర్ పా గా బాధ్యతలు స్వీకరించిన ఐఏఎస్ గౌతమ్ పొట్రును సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు మర్యాదపూర్వకంగా కలిసి బొకేను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఏ నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఎన్ రమేష్, జాయింట్ సెక్రెటరీ ప్రకాష్, సెంట్రల్ కమిటీ మెంబర్ ఇమ్మిడి నరేంద్రబాబు, ట్రెజరర్ కొల హరీష్, కార్పొరేట్ లైసెన్స్ ఆఫీస్ మురళి డిజిఎం,
శశికిరణ్ ,కార్పొరేట్ అసోసియేషన్ నాయకులు రామకృష్ణ, రామచందర్, సుధాకర్, శ్యామల ,రవి, నరేందర్, కమల్ ,శంకర్, చింతకింది శ్రీనివాస్, నరసింహారావు, ప్రియాంక, ఆశ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, జూన్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, పోలీస్, సాగునీటిపారుదల, ఆర్ అండ్ బి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, వ్యవసాయ శాఖ, మైన్స్, కోశాధికారి, తదితర శాఖలకు సంబంధించి 145 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి. ఏ.ఎస్.ఆర్.సేవా స్వచ్ఛంద సంస్థ.



నర్సంపేట జూన్ 16(వుదయం ప్రతినిధి): నర్సంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఏ ఎస్ ఆర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ 27 వ సారి రక్త దానం చేసారు. వారిని హాస్పిటల్ అర్.యం.ఓ.డాక్టర్ గణేష్ మాట్లాడుతూ అందరూ రాశేఖర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రక్తదాత రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్ లలో రక్త నిల్వలు తగ్గిపోతున్న పరిస్థితుల్లో,ప్రతి ఒక్కరు రక్తదానం చేసి రక్త నిల్వలు పెంచి ప్రాణ దాతలు కావాలన్నారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు ఉన్నవారు ఎవరైనా రక్తదానం చేయొచ్చన్నారు. రక్తదానం చేసిన కొద్ది రోజుల్లోనే మళ్ళీ రక్తం పునరుత్పత్తి అవుతుందన్నారు.

# ఆర్టీసీ సిబ్బందికి అభినందించిన డిపో మేనేజర్ వెంకన్న

## సురక్షితంగా అప్పగిస్తుండడం పట్ల సర్వత్ర అభినందనలు



హుస్నాబాద్ జూన్ 16(వుదయం ప్రతినిధి): ఆర్టీసీ బస్సులో ప్రయాణికులు మర్చిపోతున్న విలువైన వస్తువులను ఆర్టీసీ సిబ్బంది తిరిగి ప్రయాణికులకు సురక్షితంగా అప్పగిస్తుండడం పట్ల సర్వత్ర అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన ఆర్టీసీ బస్సు హుజురాబాద్ నుండి హుస్నాబాద్ కు వెళు న్న క్రమంలో మార్గమధ్యలో సైదాపూర్ లో కుమ్మరి విజయ్ అనే ప్రయాణికుడు బ్యాగ్ తో సహా బస్సు ఎక్కాడు. సుందరగిరిలో ఫోన్ మాట్లాడుతూ బస్సు దిగిన సమయంలో బ్యాగును బస్సులోనే మరిచిపోయాడు.
ప్రయాణికుడు విజయ్ బస్టాండ్ కంట్రోలర్ నెంబర్ తెలుసుకొని కంట్రోలర్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. కంట్రోలర్ కండక్టర్కు సమాచారం అందించి అప్రమత్తం చేయడంతో బ్యాగును రికవరీ చేశారు. రికవరీ చేసిన బ్యాగును ప్రయాణికుడు విజయ్ కి డిపో మేనేజర్ వెంకన్న అందించారు. సురక్షితంగా బ్యాగును అందించిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణికులను గమ్యస్థానానికి సురక్షితంగా చేరవేయడంతోపాటు బస్సులో మార్చిపోయిన వారి వస్తువులను కూడా సురక్షితంగా అందిస్తున్నామన్నారు. బ్యాగులో మూడు తులాల బంగారం, ఒక మొబైల్ ఫోన్, బట్టలు సురక్షితంగా ఉండడంతో ప్రయాణికుడు విజయ్ హర్షం వ్యక్తం చేశాడు. బ్యాగును విలువైన వస్తువులను సురక్షితంగా తనకు అందించిన ఆర్టీసీ సిబ్బందికి, డిపో మేనేజర్ కు ధన్యవాదాలు తెలిపాడు. గతంలో కూడా నిర్మల్ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో ఫోన్ మర్చిపోతే జగిత్యాల డిపోలో తిరిగి ఇవ్వడం జరిగిందని ప్రయాణికుడు విజయ్ గుర్తు చేశాడు. ప్రయాణికుడికి సురక్షితంగా బ్యాగ్ అందించడంలో కండక్టర్ సాగర్, డ్రైవర్ ఆంజనేయులు,
ట్రాఫిక్ సూపరిండెంట్ మురళి, కంట్రోలర్లు అబ్రహం, శేఖర్, సెక్యూరిటీ వెంకటేష్ ఉన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం హుండీ లెక్కింపు



హుస్నాబాద్ జూన్ 16(వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా హు హుస్నాబాద్ లో దేవదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం హుస్నాబాద్ టౌన్ సిద్దిపేట జిల్లా తేదీ 16/06/2025 సోమవారం రోజున ఆలయ మండపంలో హుండీలు లెక్కించగా జాతర సందర్భంగా వచ్చిన ఆదాయం 9,93,957 రూపాయలు అక్షరాల తొమ్మిది లక్షల తొంబైమూడు వేయిల తొమ్మిది వందల యాభై ఏడు రూపాయలు వచ్చినవి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 14000 రూపాయలు ఎక్కువగా వచ్చింది వచ్చిందని ఆలయ ఈవో కిషన్ రావు అన్నారు జాతర సందర్భంగా వచ్చిన మిశ్రమ వెండి బంగారం తిరిగి హుండీలో వేయనైనది ఈ కార్యక్రమానికి దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ కే శ్రీధర్ రెడ్డి గారు మరియు గోమాత సేవా పరిషత్ సభ్యులు రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు ఆలయ అర్చకులు సిబ్బంది ఉత్సవ కమిటీ సభ్యులు గౌడ సంఘం నాయకులు గ్రామ ప్రజలు పుర ప్రముఖులు పాల్గొన్నారు సదా అమ్మవారి సేవలో పి కిషన్ రావు కార్య నిర్వహణ అధికారి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం హుస్నాబాద్

# తెలంగాణ భవన్ వద్ద కేటీఆర్ కు మద్దతుగా పెద్దవంగర బీఆర్ఎస్ నాయకులు



పెద్దవంగర, జూన్ 16 (వుదయం ప్రతినిధి):బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా ఈ కేసు విచారణ సందర్భంగా వారికి మద్దతుగా సోమవారం తెలంగాణ భవన్ వద్ద చేరుకున్న పెద్ద వంగర బీఆర్ఎస్ నాయకులు చేరుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల నాయకులు పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరాం సుధీర్, పసులేటి వెంకటరామయ్య, కనుకుట్ల వెంకన్న, యూత్ నాయకులు గిరిగని రవి ,కూతురు అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లినగరం పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ.




మధిర జూన్ 16 (వుదయం ప్రతినిధి) అల్లినగరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు పెద్దలు కంచం గంగరాజు కుమారుడు కంచం లింగరాజు కార్డియాలజిస్ట్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులు పాత్ర ఎనలేనిదని తెలియజేయడం జరిగింది అలాగే అందరూ కూడా పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ వాసిరెడ్డి బాబురావు. పాఠశాల ఉపాధ్యాయులు మొండితోక స్వామి.గ్రామ పెద్దలు గురీష్, అంగనవాడి టీచర్ ఆయా గ్రామ పెద్దలు హనుమంతరావు పాల్గొనటం జరిగింది

# పాశం యాదగిరిని సన్మానించిన డా.వన్నాల వెంకట రమణ!



హైదరాబాద్, జూన్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కవులు కళాకారులు,రచయితలు,రాజకీయ విశ్లేషకులను తొమ్మిది మందిని ఎంపిక చేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున పురస్కారాలు ప్రకటించి గౌరవించింది.అందులో భాగంగా ప్రభుత్వ పురస్కారం అందుకున్న తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ఉద్యమ కారులు,ప్రముఖ రాజకీయ విశ్లేషకులు,
సీనియర్ జర్నలిస్టు,చరిత్రకారులు పాశం యాదగిరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల పారితోషికం,ఫోర్త్ సిటీలో 300 చ.గజాల స్థలం కేటాయించి పురస్కారం అందజేసిన విషయం తెలిసిందే! కాగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల పావని-వెంకట రమణ,తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత,వన్నాల జతిన్ సాయి లు సోమవారం శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరిని రాష్ట్ర ప్రభుత్వం సన్మానించడం పట్ల డాక్టర్ వన్నాల వెంకట రమణ,వేముల సదానందం నేతలు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో తొలి,మలి దశలలో అలుపెరుగని పోరాట యోధుడుగా కీర్తింపబడిన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు,సీనియర్ జర్నలిస్టు,చరిత్ర కారులు పాశం యాదగిరికి గడియారం ధరించే అలవాటు లేదు,
అంతేకాకుండా విదేశీ వస్తువులను కూడా ఆయన వినియోగించరు అంటే అతిశయోక్తి కాదు,అలాంటి పాశం యాదగిరికి ఈ సందర్భంగా టాటా స్వదేశీ ఉత్పత్తి సంస్థ తయారు చేసిన చేతి గడియారాన్ని డాక్టర్ వన్నాల వెంకట రమణ బహూకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ మేధావులు ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీయాలని డాక్టర్ వన్నాల వెంకట రమణ కోరారు.

# విద్యుత్ షాక్ గేదె మృతి..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి)
డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన కాడెం బంగారు చెందిన పాడి గేదె విద్యుత్ షాక్ తో మృతి చెందింది... కాడెం బంగారు తెలిపిన వివరాల మేరకు, రోజు వారిగా మేతకు గేదెను వదిలానని రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్ స్తంభానికి ఎర్త్ వేర్ విద్యుత్ సరఫరా కావడంతో గేదె మృతి చెందిందని తెలిపారు.. మృతి చెందిన గేదె సుమారు లక్ష రూపాయలు వరకు ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి అందుకోవాలని కోరారు..

# ప్రజా సంఘు నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వార్డు అధికారి రవి పై చర్యలు తీసుకోవాలి..

ఒంటేరు చక్రి.




పరకాల జూన్ 16 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపాలిటీ పరిధి లోని 2వ వార్డ్ అధికారిపై చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో పిర్యాదు చేసిన ఒంటేరు చక్రి. పరకాల పట్టణం లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న అసమానతల,అన్యాయం జరుగుతుందని పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక చేపట్టలని న్యాయమైన లబ్దిదారులకు న్యాయం చెందెల చూడాలని నిరుపేదలను అర్హులుగా గుర్తించి వారికి న్యాయం చేయాలని వార్డ్ ఆఫీసర్ నీ అడిగిన ప్రజలను,ప్రజా సంఘాల నాయకులను,యువత పట్ల దురుసుగా ,దుర్భాషలాడుతూ అప్రజాస్వామికంగా మాట్లాడుతూ అడిగిన ప్రజల పట్ల ఆగ్రహం తో పెట్రోల్ పోసి తగులబెడుతాను అని బెదిరిస్తున్నారు. ఈ సంఘటన గత సోమవారం రోజు తేది 09 వ రోజు సుమారు 12 గంటల జరిగింది.ఇట్టి విషయం వెంటనే తమరితో మనవి చేయుటకు ప్రయత్నించినప్పటికీ సమయానికే ప్రజా వాణి సమయం మించి పోయింది.కావున నేడు తమరి దృష్టికి తీసుకురావడం జరిగింది.కావున దయార్ద్ర హృదామయులైన తమరితో మనవి చేయునది ఏమనగా సదరు అధికారి 2వ వార్డు ఆఫీసర్ పరకాల మున్సిపాలిటీ పై విచారణ జరిపి తగువిధంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోగలరని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం.అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా సజావుగా నిర్వహించి నిజమైన లబ్ధి దారులకి ,పేదలకి న్యాయం చేయాలని తెలియజేయడం జరిగింది...


# పేటలో కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు

నారాయణపేట టౌన్ జూన్ 16 (వుదయం ప్రతినిధి)
న్యాయవాది మాజీ బార్ అసోసియేషన్ కోశాధికారి పి నారాయణ ను కిడ్నాప్ చేసి హత్యాయత్నానికి పాల్పడడాన్ని నిరసిస్తూ సోమవారం నారాయణపేట జిల్లా కోర్టులో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్,ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతు న్యాయవాదులపై ఇటీవల దాడులు పెరిగి పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.న్యాయ వాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.కిడ్నాప్ చేసి హత్యాయత్నానికి పాల్పడిన వారీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో కార్యదర్శిఅమిరొద్దిన్,కోశాధికారి కృష్ణ గౌడ్, న్యాయవా దులు పాల్గొన్నారు.

# 18న క్రీడా పాఠశాలల్లో ప్రవేశానికి ఎంపికలు

: ఉండేటి ఆనంద కుమార్,మండల విద్యాశాఖాధికారి....






అన్నపురెడ్డిపల్లి, జూన్ 16(వుదయం ప్రతినిధి): తెలంగాణ క్రీడా పాఠశాలల్లో ( హకీంపేట్,కరీంనగర్ మరియు ఆదిలాబాద్) 2025–26 విద్యా సంవత్సరానికి 4వ తరగతికలో ప్రవేశాల కొరకు ఈ నెల 18వ తేదీన అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంబంధిత క్రీడాంశాలలో పోటీలు నిర్వహించబడతాయని మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు జిల్లా స్థాయికి ఎంపిక చేయబడతారన్నారు.
ఈ పోటీల్లోపాల్గొనే బాల బాలికలు తమ వివరాలను ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని,అట్టి ప్రింట్ ను ఈ నెల 18వ తేదీ ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్రగుంటలో అందజేయాలి తెలిపారు.
వెబ్సైట్: https://tgss.telangana.gov.in/apply
వివరాలకు మొబైల్ నంబర్: 9010335333

# భూ భారతి కార్యక్రమంలో రైతుల భూ సమస్యలను క్లియర్ చేసుకోవాలి.

**తహసిల్దార్ నంగునూరి రమేష్.**




ఖానాపురం జూన్ 16 వుదయం ప్రతినిధి మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని 14 రెవెన్యూ గ్రామాల పరిధిలోని రైతులు భూ భారతి కార్యక్రమంలో సమస్యలను సామరస్యంగా సానుకూలంగా పరిశీలించుకోవాలని మండల తాహసిల్దార్ నంగునూరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ఈనెల 3 నుంచి 13 వరకు నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో 14 రెవిన్యూ గ్రామాల రైతుల దరఖాస్తులు సుమారుగా 3800లకు%య% పైగా దరఖాస్తులు వచ్చాయని తెలుపుతూ, గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసినప్పుడు గ్రామాలలో లేని రైతులు నేరుగా తాహసిల్దార్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ కు దరఖాస్తులు రైతులు అందజేయవచ్చునని తెలుపుతూ, సుమారుగా సోమవారం సాయంత్రం వరకు 2800లకు పైగా దరఖాస్తులను కార్యాలయంలో రైతులు అందజేసినట్లు తాహసిల్దార్ తెలుపుతూ, ఈనెల 20 వరకు దరఖాస్తులను రైతులు మండల రెవిన్యూ కార్యాలయంలో అందజేయవచ్చునని మండల రైతులకు తాహసిల్దార్ తెలిపారు.

# వేంసూరులో అమ్మ మాట అంగన్వాడి బాట



సత్తుపల్లి/ జూన్ 16 (వుదయం ప్రతినిధి) వేంసూరు గ్రామం అంగన్వాడి కేంద్రంలో సోమవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంను సీడీపీఓ మెహరున్నిసా బేగం ఐసిడిఎస్ సూపర్ వైజార్ కమల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలకు ఎగ్ బిర్యాని వండి పెట్టారు. అదేవిధంగా ఇంటింటికి తిరిగి తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తల్లులకు ఆహారం, ఆరోగ్యం త్రాగు నీరు పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులు నివారణ గురించి అవగాహన కల్పించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో జాయిన్ చేసుకోవడం, ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చేయాలని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జయమ్మ పుష్ప రాజ్యలక్ష్మి సద్గుణ లక్ష్మి రమాదేవి ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

# ఒక మార్పు... అభివృద్ధికి మలుపు...



మెట్ పల్లి జూన్ 16 (వుదయం విలేఖరి) 100 ప్రణాళికలో భాగంగా మెట్పల్లి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాల మేరకు పట్టణంలో త్రాగునీరు సరఫరా చేసే వాటర్ ట్యాంకుల లోపల శుభ్రం (కడగడం) చేయడం జరిగింది 9వ వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన అక్కడ ఉన్న కూలర్లలో నీరు నిల్వ ఉన్నందున ఆ నీరును తొలగించి కూలర్లు బోర్ల వేయడం జరిగింది వర్షం పడి గుంతలు ఏర్పడడం వలన గుంతలలో మట్టి పోసి నేర్పించడం జరిగింది అనంతరం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మాట్లాడుతూ మెట్పల్లి పట్టణంలోని త్రాగునీరు సరఫరా చేసే వాటర్ ట్యాంకుల లోపల శుభ్రం (కడగడం) చేయడం జరిగిందన్నారు ఫిల్టర్ బెడ్ వద్ద తాగునీటి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించడం ప్రతి వార్డులో త్రాగునీటి క్లోరినేషన్ శాతాన్ని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్ వేయాలని సిబ్బందిని ఆదేశించారు ఫిల్టర్ బెడ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి ఆదేశించారు పట్టణంలో వాటర్ లీకేజీలు ఎక్కడైనా ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు వాటర్ ట్యాప్ కనెక్షన్ ఆన్లైన్ కానటువంటివి ప్రతిరోజు ఆన్లైన్ చేయాలని ఆదేశించారు 9వ వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన చేసి తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని కోరారు అనంతరం 9వ వార్డులో రోడ్డుపై ఉన్న కూలర్లలో నీరు నిల్వ ఉన్నందున నీరు తీసివేసి బోర్ల వేయడం జరిగింది వర్షం పడి మట్టి రోడ్లలో గుంతలు ఏర్పడం వలన గుంతలలో మట్టి పోసి చదును చేయడం జరిగింది ఈకార్యక్రమంలో డిఈ నాగేశ్వరరావు ఏఈ తిరుపతి ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ టీఎంసీ సోమిడి శివ ఇంచార్జ్ పిట్టర్ ఆకుల నరసయ్య ఎండి నిజాం అశోక్ నరేష్ రమేష్ ఆర్పి లలిత పట్టణ సమైక్య సంఘం సభ్యులు శంకరమఠం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మెట్ పల్లి మండలానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేత

**-అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**
**-పేద ప్రజల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**





మెట్ పల్లి జూన్ 16 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం వేంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిర ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని తర్వాత చేపట్టితె వారికి 10 వేల 116 రూపాయల బహుమతి అందజేస్తానని జువ్వాడి నర్సింగరావు తెలిపారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలపై మండల రెవెన్యూ కార్యాలయానికి భారీగా రైతుల దరఖాస్తులు.





ఖానాపురం జూన్ 16 (వుదయం ప్రతినిధి) మండలంలోని 20 గ్రామ పంచాయతీలోని 14 రెవెన్యూ గ్రామాల పరిధిలోని రైతులు భూ సమస్యలపై తాహసిల్దార్ కార్యాలయానికి రైతులు భారీగా తరలివచ్చి తమ భూ సమస్య పై దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సు ఏర్పాటుచేసి దరఖాస్తులు తీసుకున్న సమయంలో గ్రామాల్లో లేమని ఆ తర్వాత సమాచారం తెలుసుకొని తిరిగి వచ్చి ప్రస్తుతం కార్యాలయంలో తమ భూములకు సంబంధించిన దరఖాస్తు చేసుకుంటున్నామని పలువురు రైతులు తెలిపారు.

# గ్రీవెన్స్ డే

**-బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు...**
**-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**
**-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం...**
**-అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే**
**-బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు**
**-తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని**
**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



జగిత్యాల జూన్ 16 (వుదయం ప్రతినిధి) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా తేదీ 26 6 2025 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

# విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన సురభి నవీన్



కోరుట్ల జూన్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో ఆదివారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ విద్యుత్ ప్రమాదంలో మరణించిన మృతులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




వెల్దండ జూన్ 16 (వు దయం ప్రతినిధి) రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పీఠ వేస్తున్నారని గతంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు సోమవారం నియోజకవర్గ పరిధిలోని శంకర్ కొండ తండాలో 60 లక్షల నిధులతో గిరిజన కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అనంతరం వెల్దండ మండలం బైరాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం మర్రిగుంట తండాలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పిసిబి మెంబర్ బాలాజీ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, జంగయ్య యాదవ్, మార్కెట్ డైరెక్టర్ కేశముల కృష్ణ, హరి కిషన్ నాయక్. రాజు యాదవ్ శేఖర్, నారాయణ, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఉచిత న్యాయసేవలు పొందండిలా.



జగిత్యాల జూన్ 16 (వుదయం ప్రతినిధి) అరెస్ట్ ప్రీ అరెస్ట్ రిమాండ్ సమయంలో న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని ఆ వివరాలను తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి ఆశోక్ కుమార్ తెలిపారు న్యాయ సేవాధికార సంస్థ చట్టం 1987లో 12(జీ) ప్రకారం క్రిమినల్ కేసులలో నిందితుల తరపున బెయిల్ దాఖలు కోర్టుల్లో విచారణకు అర్హులైన వారికి న్యాయ సేవాదికార సంస్థ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా ఉచితంగా న్యాయవాదులను నియమిస్తుంది బీఎన్ఎస్ సెక్షన్ 38 ప్రకారం పోలీసుల అదుపులో ఉండి విచారణ చేసే క్రమంలో నిందితుడు న్యాయ సాయం.సలహా తీసుకునేందుకు వెసులుబాటు ఉంటుంది న్యాయవాదిని నియమించుకునే హక్కు ఉంది కోర్టులో విచారణ సమయంలో అర్హులైన వారికి 340 సెక్షన్ ప్రకారం ఉచిత న్యాయవాదిని నియమించేందుకు జడ్జిని అభ్యర్థించవచ్చు ఉచిత న్యాయ సేవల కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ను సంప్రదించి ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని ప్రజల సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ వివరించారు

# మున్నూరు కాపు కులానికి చెందిన ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలి.

**జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ చెదలు సత్యనారాయణ**

కోరుట్ల జూన్ 16 (వుదయం ప్రతినిధి) మంత్రి వర్గ విస్తరణలో మున్నూరు కాపులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ చెదలు సత్యనారాయణ ఆద్వర్యంలో వేములవాడ రోడ్డు లో గల హనుమాన్ దేవాలయం నుండి నంది చౌక్ గాంధీ రోడ్డు వెంకటేశ్వర స్వామి దేవాలయం గడి బురుజు డైమండ్ హోటల్ కొత్త బస్టాండ్ కార్గిల్ చౌక్ మీదుగా నంది చౌక్ వరకు నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన మంత్రి వర్గ విస్తరణలో మున్నూరు కాపులకు జరిగిన అన్యాన్ని నిరసిస్తూ కోరుట్ల పట్టణంలో వివిధ మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని మున్నూరు కాపుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు



ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ చెదలు సత్యనారాయణ తో పాటు మున్నూరు కాపు వివిధ సంఘాల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 16 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి గా నియాకమైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం రాష్ట్రంలో విత్తనాల విషయంలో నాణ్యత పాటించాలని సీడ్ కంపెనీ వారికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ మంజూరై చాలా సంవత్సరాలు గడుస్తుందని సీడ్ ప్రాసెస్ యూనిట్ పాత బకాయిలు మంజూరు చేసి సీడ్ ప్రాసెస్ యూనిట్ ను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కోరగా ఇందుకు వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు

# సెంటర్ మాక్స్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల జూన్ 16 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామానికి చెందిన మహమ్మద్ షేక్ కోరుట్ల పట్టణ ఇందిరా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సెంటర్ మాక్స్ షాపింగ్ మాల్ అండ్ సర్వ శ్రీ హెర్బల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి సెంటర్ మ్యాక్స్ షాపింగ్ మాల్ ను ప్రారంభించారు ఈసందర్భంగా సెంటర్ మ్యాక్స్ షాపింగ్ నిర్వాహకులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు సెంటర్ మ్యాక్స్ షాపింగ్ మాల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నారాయణపేట టౌన్ జూన్ 16(వుదయం ప్రతినిధి) పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం సమావేశం గది ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయపు గదులను పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సమావేశపు గది నిర్వహణ చాలా చక్కగా చేశారని జిల్లా డిఎంహెచ్ఓ ను ప్రశంసించారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ చాలా కీలకమైనదని అన్ని కార్యక్రమాలలో లక్ష్యాల పరంగా పురోగతి సాధించాలని కొత్తగా వచ్చిన ప్రోగ్రామ్ అధికారులు సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.జయచంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ సమావేశపు గది నిర్వహణకు ప్రేరణ కలెక్టర్ ని వారు అడిగిన వెంటనే స్పందించి జిల్లా పురోగతికి వైద్యశాఖ అభివృద్ధికి, సమావేశపు గది నిర్వహణకు పాటుపడడం చాలా గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ , డిపిఓ బిక్షపతి ,సబ్ యూనిట్ అధికారి అశోక్ కుమార్ ,ఆరోగ్య విస్తరణ అధికారులు విజయ్ కుమార్ , గోవిందరాజు , ఫార్మసిస్ట్ సూర్య కాంత్ రెడ్డి ,డి డి ఎం రాఘవేందర్ సిబ్బంది ఉన్నారు.

# రక్తదాత సుఖీభవ అవార్డు అందుకున్న స్విమ్మర్ రాజు



వరంగల్ జూన్ 16( వుదయం ప్రతినిధి ) : వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)రక్తదాత సుఖీభవ అవార్డు– 2025 అందుకున్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా 15 జూన్, 2025 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా టౌన్ హాల్ నందు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ – నెల్లూరు వ్యవస్థాపక అధ్యక్షులు కె. మురళి మోహన్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో అత్యధికంగా రక్తదానం చేసిన వారికి, రక్తదానం పై అవగాహన కల్పిస్తూ, అత్యధికంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన రక్తదాతలకు “ రక్తదాత సుఖీభవ అవార్డు – 2025 పేరుతో అవార్డులు అందజేశారు. కాగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో, వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు ఏ.ఆర్ 2009 బ్యాచ్ (వరంగల్ సిటీ గార్డ్)లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి – రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)రక్తదాత సుఖీభవ అవార్డు 2025 అందుకున్నారు. ఈసందర్భంగా అవార్డు గ్రహిత రాజు మాట్లాడుతూ 2005వ సంవత్సరం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్న రోజులలో తేదీ. ఆగష్టు 28 2005 రోజున ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ లో మొట్ట మొదటి సారి రక్తదానం చేయడం జరిగిందన్నారు. రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడొద్దు. ఎవరు కూడా రక్తం దొరకకుండా చనిపోకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో “ రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ” నేను ఈ రక్తదాన చైతన్య కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. 2005 సంవత్సరం నుండి నేను ఇప్పటి వరకు 37సార్లు (ఓ పాజిటివ్) రక్తదానం చేయడం జరిగింది. 2005 సంవత్సరం నుండి యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా నేను 5 రాష్ట్రాలు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా) రాష్ట్రాలలో (వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా) 1,00,000 మందికి పైగా యువత కు రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా వివిధ అత్యవసర సమయంలో ఉన్నవారికి 18,154 మందికి, రక్తదాతల సహకారంతో ఉచితంగా రక్తాన్ని అందించడం జరిగింది. అత్యవసర సమయంలో ఉన్న వారికోసం మరియు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకు 71 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కరోన (కోవిడ్ – 19) అత్యవసర సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి 235 మందికి ప్లాస్మా అందించడం జరిగింది. .ఇందులో భాగంగా రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై యువతకు అవగాహన కల్పిస్తున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) అవార్డుకి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇచ్చిన అందే శ్రీనివాసులు, షేక్ రియాజ్ భాష, కరెస్పాండెంట్ చిల్లర శశిధర్, లయన్ డాక్టర్ ఎస్.రామచంద్రరావు, డాక్టర్ నటరాజన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. మురళి మోహన్ రాజు చేతుల మీదుగా “రక్తదాత సుఖీభవ అవార్డు – 2025” శాలువా, పూలమాల, మొమెంటో, కిరీటదారణతో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డును రక్తదాతలకు అంకితం అందిస్తూ, అదేవిధంగా ఈ సందర్భంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, వరంగల్ పోలీస్ శాఖకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమంగా సమిష్టిగా కృషి చేద్దాం,

**-కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్లు, అధికారులు,**
**-ఉత్తమ పాలనకు ఏడాది మైలురాయి,**
**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్ జూన్ 16(వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తన ఏడాది పాలనలో తనదైన శైలితో ఉత్తమంగా%ా%.. ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ.. ప్రజలకు సేవలు అందిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా జిల్లా అధికారులు సమిష్టిగా కలిసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలందరికీ పూర్తిస్థాయిలో చేరేలా అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాను అభివృద్ధి పథంలోకి వేగంగా తీసుకెళ్లేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ప్రభుత్వ పథకాలు ఎన్నో ఉన్నప్పటికీ, కొన్నిసార్లు అవి అర్హులకు చేరడంలో జాప్యం లేదా అవకతవకలు జరుగుతుంటాయి, ఈ సమస్యలను అధిగమించి, పథకాల లబ్ధి నిజమైన అర్హులను గుర్తించి అర్హులకే చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యాన్ని నెరవేర్చడానికి అత్యంత కీలకంగా జిల్లాస్థాయి అధికారులు వ్యవహరించాలన్నారు, పథకాల అమలులో పారదర్శకతను పాటిస్తూ, అధికారులు తమ విధులకు జవాబుదారీగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని, కేవలం కార్యాలయాల్లో కూర్చుని కాకుండా, క్షేత్ర స్థాయిలో పర్యటించి పథకాల అమలును పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని కలెక్టర్ అన్నారు. కేవలం సంక్షేమ పథకాల అమలుతో ఆగకుండా, విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో జిల్లాను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు తమ శాఖల పరిధిలో సమన్వయంతో పనిచేయడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని తెలిపినారు. కేవలం ఉద్యోగం అనే కాకుండా, ప్రజలకు సేవ చేసే అవకాశం అనే దృక్పథంతో పనిచేయాలని అధికారుల ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా ప్రోత్సహించారు. ఒక సంవత్సరం కాలం జిల్లా అభివృద్ధికి తనతో కలిసి పనిచేసే అధికారులు అందర్నీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు రామ్ మోహన్ రావు, రమేష్ కుమార్, సీతారాం నాయక్, స్వరాజ్యలక్ష్మి, రాజేశ్వరి, నాగేందర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూళ్లకు వాహన సౌకర్యం ఏర్పాటు చేయాలి.

**ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్.**



జూన్ 16 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి) బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ కి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ స్కూల్ కు మరియు భూపాలపల్లి టౌన్ పరిధిలోని బాల బాలికలకు వాహన సౌకర్యాలు కల్పిస్తే నీరు పేదలు అనగారిన కులాలైనటువంటి బీసీ ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన పిల్లలు చదువుకునేటువంటి అవకాశం ఉంటుందని జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ లో విచ్చలవిడిగా తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు కూలినాలీ చేసుకునే నిరుపేద కుటుంబాలకు వాళ్లకు పిల్లలు చదువుకునే కళ నెరవేరకపోగా పైసలు కట్టలేక అనేక రకాల ఇబ్బందులకు గురై ఆ పిల్లలు చదువుకు దూరమై అనేక రకాల వ్యసనాలకు బానిసవుతున్నారు వీటి నుంచి దూరం కావాలంటే ఇప్పుడే స్టార్టింగ్ స్కూలు ప్రారంభ దశలో ఉంది గనుక పిల్లలందరికీ వాహన సౌకర్యం కల్పిస్తే ఖచ్చితంగా స్కూలుకు వస్తారు ప్రభుత్వ స్కూళ్లలో మంచి చదువుకొని గొప్పవాళ్ళు అవుతారు భూపాలపల్లి టౌన్ లో వివిధ కాలనీలకు ప్రభుత్వ స్కూలు తరఫున వాహన సౌకర్యం గనుక కల్పిస్తే ఖచ్చితంగా బడికి రావడానికి సిద్ధంగా ఉన్నారు. కొంతమంది మా దృష్టి కూడా తీసుకురావడం జరిగింది. దీనికి కలెక్టర్ ఎమ్మెల్యే చొరవ తీసుకొని కచ్చితంగా వాహన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా కమిటీ నాయకులు చిట్యాల శ్రీనివాస్ మందా రమేష్ పుల్ల అశోక్ జన్నే లక్ష్మణ్ పంగ మహేష్ చిర్ర శ్రీకాంత్ మరియు రవీందర్ పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో సంస్కృతీ సాంబరాలు,

**-ట్రెడిషనల్ డేలో కలెక్టర్‌తో విద్యార్థుల ఆనందోత్సవం,**
**-వైద్య విద్యార్థుల ప్రతిభకు కళాశాల వేదిక,**
**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**





నాగర్ కర్నూల్ జూన్ 16(వుదయం ప్రతినిధి) వైద్య విద్యార్థినిలు నిర్వహించిన నృత్యాలలో కలెక్టర్ బాదావత్ సంతోష్ నృత్యాలు చేస్తూ విద్యార్థినీ విద్యార్థులను ఉత్తేజపరిచారు.విద్యార్థులు విద్యతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ సమీపంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్య కళాశాల విద్యార్థులు నిర్వహించిన (ట్రెడిషనల్ డే) సాంప్రదాయ దినోత్సవ వేడుకలకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వైద్య కళాశాల వైద్య విద్యార్థులు సాంప్రదాయ బద్దంగా దుస్తులను ధరించి, వివిధ రకాల సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. పాటలు, నృత్యాలు, నాటికలు మరియు ఇతర సాంస్కృతిక ప్రదర్శనలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... వైద్య విద్యార్థులు బాగా చదివి రాణించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు అనేక చర్యలు చేపట్టిందని వాటిని అన్నిటిని సద్వినియోగం చేసుకొని, ఎంబిబిఎస్ పూర్తి చేసిన తర్వాత గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి వైద్య విద్యార్థిపై ఉంటుందని సూచించారు. పట్టణాలు, నగరాల్లో వైద్య సేవలు సులువుగా అందుబాటులో ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుంది. ఈ అసమానతలను తగ్గించడానికి గ్రామీణ ప్రాంతాల్లో వైద్యులు సేవలందించడం ప్రతి ఒక్కరికి బాధ్యతను గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. వైద్య వృత్తి అనేది కేవలం డబ్బు సంపాదనకు సంబంధించినది కాదు, అది ఒక సేవా వృత్తి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పవిత్రమైన బాధ్యత వైద్యులపై ఉంటుంది, బాధ్యతను గుర్తించి, అవసరమైన వారికి సేవ చేయాలని అందుకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య విద్యార్థులు తమ చదువులో రాణించడానికి, మంచి వైద్యులుగా మారడానికి అవసరమైన లక్షణాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. వైద్య విద్యార్థులు ఒత్తిడిని జయించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని కలెక్టర్ తెలిపారు. తాను కళాశాలలో విద్యార్థిగా చదువుకుంటున్న సమయంలో కళాశాలలో ఇలాంటి వేడుకలో పాల్గొని ఘనంగా జరుపుకున్న సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. భారతీయ కలలు సంప్రదాయ నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలను రాబోయే తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కళాశాలల్లో సాంస్కృతిక దినోత్సవం, విద్యార్థులలో సాంస్కృతిక అవగాహన పెంపొందించడానికి మరియు వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఒక అవకాశం లభిస్తుందని, తద్వారా వారికి చదువుపట్ల మరింత ఆసక్తిని పెంపొందిస్తుందని కలెక్టర్ తెలిపారు. వైద్య విద్య చాలా ఒత్తిడితో కూడిన విద్యా అని అలాంటి వైద్య విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరపడతాయని ఆయన తెలిపారు. ఈ వేడుక ద్వారా, విద్యార్థులు తమ సాంస్కృతిక వారసత్వాన్ని తెలుసుకోవడానికి, దానిని గౌరవించడానికి మరియు దానిని భవిష్యత్తు తరాలకు అందించడానికి ప్రేరణ పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, నాగర్ కర్నూల్ డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మి, వైద్య కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించారు

**ప్రజావాణి 47 ఫిర్యాదులు,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ జూన్ 16(వుదయం ప్రతినిధి)ప్రజలు తమ సమస్యల పరిష్కారానికై ప్రజావాణిలోనే కాకుండా ఎప్పుడైన అర్జీలు ఇవ్వడానికి వచ్చే దరఖాస్తుదారులతో గౌరవంగా వ్యవహరించి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా అధికారులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు, అమరేందర్, దేవ సహాయం, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అర్జీలు స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (47) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చ జన్మదిన వేడుకలు



జూన్ 16 అశ్వరావుపేట, (వుదయం ప్రతినిధి): అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరావు జన్మదిన వేడుకలు అశ్వారావుపేట బీఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు, పలువురు మాట్లాడుతూ మెచ్చా నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు ఇలాంటి నాయకుడు మన నియోజక వర్గానికి ఎంతో అవసరమని అన్నారు. రానున్న రోజుల్లో ఈ నియోజకవర్గానికి మళ్లీ ఎమ్మెల్యేగా ఆయనను చూడాలనుకుంటున్నామని అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, మాజీ వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర, జిల్లా పార్టీ ప్రతినిధి యు.ఎస్ ప్రకాష్ రావు, పార్టీ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, మండపాటి మోహన్ రెడ్డి, జుజ్జూరపు శ్రీరామ్మూర్తి, తాడేపల్లి రవి, గోదవర్తి వెంకటేశ్వరరావు, తాళం సూరి, సంక ప్రసాద్, ఉట్లపల్లి మాజీ సర్పంచ్ సాదు జోత్స్న బాయి, హసేను, ఆసిఫ్, సిద్దేశ్ మోహన్, గుర్రాల చెరువు గ్రామ ప్రెసిడెంట్ సత్యనారాయణ కలపాల సురేష్, నక్క రాంబాబు, జక్కుల రాంబాబు, అనుమాన చరణ్, శెట్టిపల్లి రఘురాం, ముల్లగిరి జనార్దన్, నందికోల వెంకన్న, ధర్మారావు, ఎండి, అమీర్, నార్లపాటి బజారయ్య, నార్లపాటి చిన్నబ్బాయి, మోటూరి మోహన్, ఆరేపల్లి గోవిందు, నవీన్, బుచ్చిబాబు, ఆళ్ల రాంబాబు, బుదుపుటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (వుదయం ప్రతినిధి) (బోడపాటి వరప్రసాద్) ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండి యా (అలింకో) సేవలను సద్వినియోగం చేసుకొని సకలాంగుల మాదిరిగా సమాజంలో ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసం శెట్టి సుభాష్ విభిన్న ప్రతిభావం తులైన దివ్యాంగులకు పిలుపు నిచ్చారు. సోమ వారం స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో అలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగు లకుపకరణ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సుమారుగా రూ 86 లక్షలతో 270 మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన అలింకో భారత ప్రభుత్వం లోని సామాజిక న్యాయం %ు% సాధికారత మంత్రిత్వ శాఖలోని వికలాంగుల సాధికారత సంక్షేమం కోసం పనిచే స్తుందన్నా రు. కృత్రిమ అవయవా లు ఉపకరణాలు వాటి భాగాల లభ్యత, వినియో గం, సరఫరా పంపిణీని ప్రోత్సహిస్తుం దన్నారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్, దృష్టిలోపం, వినికిడి లోపం, మేధో వైకల్యం గల వికలాంగుల ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాలు వ్యక్తిగత రక్షణ కిట్లు ఉచి తంగా అందిస్తుందన్నారు. వికలాంగుల రక్షణ సిబ్బంది, ఆసుప త్రులు ఇతర సంక్షేమ సంస్థలకు చేయూతనందిస్తుందన్నారు పిల్లలు, మహిళలు, వృద్ధులు మరియు వికలాంగు లకుతగిన శిక్షణ కార్యక్ర మాలను నిర్వహిస్తుంద న్నారు. గత సంవత్సరం నవంబర్ 4 వ తేదీన నియోజకవర్గ పరిధిలో ఆ లింకో సంస్థ దివ్యాంగులు కు వైద్య పరీక్షలు నిర్వ హించి వికలాంగత్వ లోపాలను శాస్త్రీయ పరంగా గుర్తించి అర్హులైన వారికి కృత్రిమ ఉపకరణాలు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అదేవి ధంగా కృత్రిమ అవయవా ల పంపిణీకై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రూ 4 కోట్లు సంస్థ కేటాయించి దని దీనిలో నియోజకవ ర్గానికి 86 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటెడ్ మోటార్ సైకిల్లు 68, ట్రై సైకిళ్లు 41, వీల్ చైర్లు 62, నడక కర్రలు 30 మందికి, అత్యధిక డిజిటల్ వినికిడి యంత్రాలు బ్యాటరీలతో సహా 22 మందికి ఉచితంగా ఆయన సంస్థ తరుపున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో అలింకో సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్, పి అండ్ ఓ రవికు మార్, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు,ఎంపీడీవో పద్మజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నారంలో అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమం



జయశంకర్ భూపాలపల్లి జూన్ 16(వుదయం ప్రతినిధి) మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామం అంగన్వాడి సెంటర్ లో సోమవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు దానిలో భాగంగా అంగన్వాడి ఐదిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు అంగన్వాడి సెంటర్1 లో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్ 2 లో గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమాన్ని అంగన్వాడి సెంటర్ 3 లో అన్న ప్రసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు తెలిపారు అంగన్వాడి సెంటర్లలో అభ్యాసన మూలలు అమర్చడం సామాగ్రిని పిల్లలకే అమర్చిందడం జరుగుతుందని అన్నారు స్నేహపూరిత వాతావరణాన్ని కల్పించేలా అంగన్వాడి సెంటర్లను తీర్చడం జరిగిందని అన్నారు పోషకాహార కిచెన్ గార్డెన్ ను అభివృద్ధి చేసుకొని సరైన పోషకాన్ని అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందించడం జరుగుతుందని వివరించారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ పూర్వ ప్రాథమిక విద్యను బోధించడం జరుగుతుందని అన్నారు సెంటర్లలో ప్రీ స్కూల్ కిట్ తోపాటు వర్క్ బుక్స్ లతో టీచర్లు నూతన సిలబస్తో విద్య బోధించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శ్రీలత, స్వరూప, సుశీల, ఆయాలతోపాటు గ్రామ ప్రజలు బాలింతలు గర్భిణీలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు



జూన్ 16 దమ్మపేట, (వృదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ 2025 లో భాగంగా దమ్మపేట స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం ముందు స్వాగతం సుస్వాగతం నేమ్ బోర్డ్ మరియు బంజారా కాలనీలోని ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసారు అనంతరం స్థానిక వాసవి భవన్ నందు దమ్మపేట గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ మహేష్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్, పొట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో వాసవి క్లబ్ ముందుంటుందని డాన్ టు డస్క్ భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో, ఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, అత్తులూరి పురుషోత్తమరావు, రీజనల్ చైర్మన్ భోగవల్లి రాంబాబు, వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు మండవల్లి సురేష్, సెక్రెటరీ చారు గుండ్ల ప్రదీప్, ట్రెజరర్ దొడ్డా వినోద్,మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 16(వృదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు నిర్వహించినట్లు మహాదేవపూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి సుప్రజ్యోతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మండలంలోని అన్నారం కాళేశ్వరం గ్రామాలలోని పలు విత్తన ఎరువుల దుకాణాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. దుకాణాలలోని పత్తి విత్తనాల నిలువలు విత్తన కంపెనీల పత్రాలను స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్కులు పరిశీలించినట్లు పేర్కొన్నారు నాసిరకమైన పత్తి విత్తనాలను విక్రయిస్తే కేసు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ లను రద్దు చేయడం జరుగుతుందని వెల్లడించారు రైతులకు తప్పనిసరిగా కొనుగోలు చేసిన ఎరువులకు విత్తనాలకు రశీద్ ఇవ్వాలని ధరల పట్టిక రోజువారీగా సూచిక బోర్డులో నమోదు చేయాలని అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫర్టిలైజర్ షాపుల యజమానులకు సూచించడం జరిగిందని అన్నారు రైతులు విత్తనాలను లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నుంచి కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన రశీదును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని తెలిపారు.

# మధిర వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ.

**-పేద విద్యార్థులకు వాసవి క్లబ్ తరుపున సహాయ సహకారాలు అందిస్తాం: వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ గుండా లక్ష్మీ సింధూరి**



మధిర జూన్ 16 (వృదయం ప్రతినిధి) మధిర పట్టణములోని పాఠశాల జడ్.పి.జి.హెచ్. ఎస్ హరిజన వాడ పాఠశాల నందు వాసవీ క్లబ్స్ మధిర ఆధ్వర్యంలో నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. పేద విద్యార్థులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తామని రీజియన్ చైర్మన్ గుండా లక్ష్మీ సింధూరి మాట్లాడుతూ స్కూల్ కి కావలసిన మరికొన్ని అవసరాలు ప్రధానోపాధ్యాయురాలు ఎన్. విజయశ్రీ ద్వారా తెలుసుకొని త్వరలోనే సమకూరుస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సి ఎమ్ ఆర్ ఇంచార్జి ఇరుకుళ్ళ సురేష్, వాసవీ గ్రేటర్ ప్రెసిడెంట్ కోనా శ్రీనివాసరావు, సెక్రటరీ కేతేపల్లి సురేష్, యూత్ క్లబ్ అధ్యక్షులు వేముల పల్లి శ్రీనివాసరావు,వాసవి క్లబ్ మాజీ డి సి కుంచం కృష్ణరావు ,వాసవి క్లబ్ మాజీ ప్రెసిడెంట్ పల్లపోతు వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ వనమా కిరణ్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చారుగుండ్ల నరసింహమూర్తి, వాసవి వనితా క్లబ్ సభ్యులు పల్లపోతు రాజ్య లక్ష్మి,అమరా మమత పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల భూమి పూజ ప్రారంభం.

**-ఇందిరమ్మ రాజ్యంలో పేదల స్వంత ఇంటి కల నెరవేరబోతుంది.**
**-అత్తి కుమారస్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు.**



పర్వతగిరి, జూన్ 16 ( వృదయం ప్రతినిధి ): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గ్రామపంచాయతీ సెక్రటరీ సునీల్ పోశారు. అత్తి కుమారస్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఒక్కో ఇంటికి 4 లక్షల చొప్పున విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అధికంగా అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను గ్రామస్తులను వెంటపెట్టుకొని ఎక్కడికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారని అన్నారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని మొదటి విడతలో రాని వాళ్లకు రెండో విడతలో అవకాశం వస్తుందని వివరించారు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆధర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అదేవిధంగా వల్లందాస్ రంగయ్య ఎక్స్ ఎంపీపీ, వల్లందాస్ నరసయ్య వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, జుట్టుకొండ రమేష్ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ నెంబర్స్ నరకుడు పూలమ్మ, మూడెం రాణి, ఇల్లందుల అంజలి, మహమ్మద్ పాషా, కోదాటి దేవేందర్ రావు, దేవేందర్, బైరి వెంకన్న, వల్లందాస్ చిన్ని, వడ్డే కుమార్ వల్లందాస్ యాకయ్య, ఇందిరమ్మ లబ్ధిదారుల పేర్లు వల్లందాస్ స్వప్న, నరుకుడు మంజుల, ఇల్లందల అమలత, నరుకుడు ఎలేంద్ర, వల్లందాస్ సుమలత, ఇల్లందుల సారమ్మ, చామంతుల సారమ్మ, జుట్టుకొండ ఉమా, బైరి శ్రీలత, బైరి వినోద, తదితరులు గ్రామస్తులు అదే విధంగా మహిళలు,ఇందిరమ్మ కమిటీ నెంబర్ వల్లందాస్ చిన్న రంగయ్య వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# ఈ నెల 21,22న ఖమ్మంలో జరుగు ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర మహాసభలు ను జయప్రదం చేయండి



మధిర జూన్ 16 (వృదయం ప్రతినిధి) ఈ నెల 21,22తేదీలలో ఖమ్మం ఐఎంఏ హాల్ లో టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర మహాసభలు జరగనున్నాయి. ప్రచారంలో భాగంగా ప్రచార జీపు జాతా సోమవారం నాడు మధిర బస్సు డిపోకు రావటం జరిగినది. రాష్ట్ర కార్యదర్సులు ఎ. వెంకటేశ్వరావు, బి. సుధాకర్, రీజినల్ కార్యదర్శి పి. సుధాకర్, సహాయ కార్యదర్శి జె. నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శి టి. బాబు కార్మికులను కలసి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు వీరితోపాటు డిపో కార్యదర్శి వెంకన్న, నాగుల మీరా, కిషోర్ కుమార్, కె. రామ కృష్ణ పాల్గొన్నారు

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



నారాయణపేట టౌన్ జూన్ 16(వృదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన గద్వాల ముదిరాజ్ నాయకులు.



(గద్వాల జూన్ 16 వృదయం ప్రతినిధి) హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలయంలోని వాకిటి శ్రీహరిని తన ఛాంబర్ లో పశుసంవర్ధక మత్స్య,క్రీడలు యువజన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన ముదిరాజ్ నాయకులు. పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులు గద్వాల తాలూకా అధ్యక్షులు టి ఎన్ జగదీష్,గద్వాల తాలూకా ప్రధాన కార్యదర్శి దడవై నరసింహులు,చాపల చిన్న.

# రూరల్ సీఐ సుధాకర్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నేత సతీష్



జగిత్యాల జూన్ 16(వృదయం విలేఖరి): జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సుధాకర్ ను ఎమ్మార్పీఎస్ నేతలు నక్క సతీష్ మాదిగ,బొల్లె అనిల్ మాదిగ, జగిత్యాల నియోజకవర్గ కో ఇంచార్జి పొడేటి సునీల్ లు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో సమస్యల గురించి సిఐ సుధాకర్ కి వివరించగా సిఐ సానుకూలంగా స్పందించి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

# మధిర మార్కెట్ యార్డ్ లో మిర్చి కొనుగోలు కేంద్రం ప్రారంభం



మధిర జూన్ 16 (వృదయం ప్రతినిధి) మధిర మార్కెట్ యార్డ్లో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, డిసిసిబి చైర్మన్ దొండపాడు వెంకటేశ్వరరావు, టిడిపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం,మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఈ కార్యక్రమంలో కోనాదని కుమార్, చావా వేణు, నిడమానూరు వంశీ, కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వర రెడ్డి, ఆవుల కిరణ్, బాణావత్ రమణా నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల పరిశీలనలో ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్



పర్వతగిరి, జూన్ 16 ( వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి పట్టణ కేంద్రంలో సోమవారం ముగ్గు పోసుకున్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు చేసినారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వారు త్వరగా ముగ్గు పూసుకోవాలని ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ తెలిపినారు.గ్రామ కార్యదర్శి రఘు,సిబ్బందికారోబార్ మేడిశెట్టి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**మండల విద్యాధికారి కె,లక్ష్మి**



జూన్ 16 దమ్మపేట, (వృదయం ప్రతినిధి): హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ లో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో 2025-26 విద్యా సంవత్సరానికి నాల్గో తరగతి లో ప్రవేశాలకు గాను విద్యార్థులు ఈనెల 18 తారీకు లోపు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ కె.లక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకోవడానికి ప్రతి కాంప్లెక్స్ స్కూల్ నుండి నుండి పిడి, పి ఈ టి లు, సహకరిస్తారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నవారు మాత్రమే మండల, జిల్లా, రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొనుటకు అవకాశం ఉంటుందన్నారు. మండల స్థాయి ఎంపికలు ఈనెల 19న దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ఆవరణలో ఉంటాయన్నారు. 1/9/2016 నుండి 31/8/2017 మధ్య జన్మించి ఉండాలి.8 నుంచి 9 సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చును.. ఈరోజు మండలంలోని అన్ని పాఠశాలల పిడి/ పిఈటిల సమావేశము జరిగినది. ఈ సమావేశంలో కే.రామనాథం కే.పవన్ కుమార్,కే.భద్రయ్య, కృష్ణ, టీ,మల్లేష్ రామారావు తదితరులు పాల్గొన్నారు

# అమ్మ మాట అంగన్వాడి బడిబాట



జూన్ 16 దమ్మపేట, (వృదయం ప్రతినిధి): కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశానుసారం ఈనెల10వ తేదీ నుండి 17వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య విధానంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ దమ్మపేట మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి హేమ సత్యా ఆధ్వర్యంలో సోమవారం రోజు మల్కారం సెక్టారు రాచురిపల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో భాగంగా, అక్షరాభ్యాసం, 3 సంవత్సరాల దాటిన పిల్లలను అంగన్వాడి కేంద్రములో నమోదు చేయించుట మరియు నూతన భోజన జాబితాలో భాగంగా వారికి ఎగ్ బిర్యానీతో భోజన కార్యక్రమం మరియు యుక్త వయస్సు బాలికలకు పల్లి, మరియు, మిల్లెట్ చిక్కిలను అందించి వారికి రక్త హీనత మరియు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సెక్టారు సూపర్వైజర్ శ్రీదేవి , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయురాలు, అంగన్వాడి కార్యకర్తలు గ్రామస్తులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్యులకు సొంతింటి కల నెరవేర్చిన ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి జూన్ 16 (వృదయం ప్రతినిధి) పట్టణంలోని ఇద్దరు ఇల్లు లేని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రెండు కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షుడు బావండ్ల మధు,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీశైలం, తెలంగాణ జాగృతి అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్ సింగ్, కనుక సత్యం,అల్లుడు కృష్ణ. కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పూరి రమేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండూరు కృష్ణయ్య, యువజన సంఘం అధ్యక్షుడు సంబు తరుణ్, కోశాధికారి గుండ్ల రేవంత్, సంఘం నాయకులు గందె రవి, బచ్చు మురళి,రాము, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హెూమియో వైద్యుడ్ని పరామర్శించిన వన్నాల!




హనుమకొండ, జూన్ 16(వృదయం జిల్లా ప్రతినిధి) : ప్రముఖ హెూమియో వైద్యుడు,ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ను వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు,వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ పూర్వ చైర్మన్ సాంబారి సమ్మారావు, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత సోమవారం పరామర్శించారు.హెూమియో వైద్యుడు పరికిపండ్ల అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.కాగా హన్మకొండలోని ఏకశిళ హాస్పిటల్లో ఎమర్జెన్సీ చికిత్స పొందుతున్న పరికిపండ్ల అశోక్ ను వన్నాల శ్రీరాములు,సాంబారి సమ్మారావు, వేముల సదానందం నేతలు పరామర్శించారు.రోడ్డు ప్రమాదానికి గురైన కారణాలను వారు అడిగి తెలుసుకున్నారు.వీలైనంత త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.గత రెండు రోజుల క్రితమే ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ రజతోత్సవాన్ని పురస్కరించుకుని గోడ పోస్టర్ను హైదరాబాద్లో సాంబారి సమ్మారావు, వేముల సదానందం నేతలు గోడ పోస్టర్ ను అవిష్కరించడం గమనార్హం!

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి.

**ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం.**



పరకాల జూన్ 16 (వృదయం ప్రతినిధి): మొండ్రాయి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. సోమవారం సంగెం మండలంలోని మొండ్రాయి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ పాల్గొన్నారు.రైతు వేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ద్వారా ముఖ్యమంత్రి సందేశాన్ని రైతులతో కలిసి వీక్షించారు. సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... రైతునేస్తం కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా ముఖాముఖి మరియు ఆదర్శరైతుల అనుభవాలు, వ్యవసాయరంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను రైతులకు తెలియజేసున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సరంలోనే దాదాపు 78వేల కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రైతాంగం సుభిక్షంగా ఉండేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయని పథకాలను ఇప్పటికే అమలు చేసి వివిధ రాష్ట్రాలకు ఒక దశ, దిశ చూపించిందన్నారు. ప్రభుత్వం పంటసాగు చేసే సమయానికి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రైతు భరోసా పథకం కింద సంగెం మండలంలోని రైతులకు 15519 మంది రైతులకు 15కోట్ల 37 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రైతు బీమా పథకం ద్వారా 69 మంది రైతులకు 3కోట్ల 45 లక్షలు పంపిణీ చేశామన్నారు.అలాగే దేశ చరిత్రలో 2 లక్షల లోపు రుణమాఫీ చేసి చారిత్రక నిర్మాణాన్ని సృష్టించామని అన్నారు. రైతు రుణమాఫీ ద్వారా సంగెం మండలంలోని 5401 మంది లబ్ధిదారులకు 41కోట్ల 88 లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందన్నారు.సన్న వడ్లకు రూ 500 బోనస్ ద్వారా 1510 మంది రైతులకు 3,19,09, 600రూ,అలాగే సబ్సిడీ ద్వారా 250 క్వింటాల్ల జీలుగా విత్తనాలను పంపిణీ చేశామన్నారు.వ్యవసాయ రైతుల యొక్క ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.




# బిజినెస్




## త్వరలో హీరో, టీవీఎస్, ట్రయంఫ్ నుండి 500 సిసి బైక్స్




ఇండియన్ మార్కెట్లో భారీ ఇంజిన్ బైక్‌ల ప్రదర్శన జరగబోతోంది. ఈ ఏడాది చివరి నాటికి మార్కెట్లో అనేక కొత్త మోడళ్లను చూడొచ్చు. టీవీఎస్, హీరో, ట్రయంఫ్ వంటి ప్రధాన ద్విచక్ర వాహన బ్రాండ్‌లు దేశీయ మార్కెట్లో కొత్త మోడళ్లను విడుదల చేయనున్నాయి. బ్రాండ్‌లు భారీ ఇంజిన్ బైక్‌లను కోరుకునే వారిని, యువతను లక్ష్యంగా చేసుకొని బైక్ కంపెనీలు బైక్స్ ని మార్కెట్లోకి తీసుకురానున్నాయి. ఇప్పుడు భారత మార్కెట్లో విడుదల కానున్న 500 సిసి కంటే తక్కువ సామర్థ్యం గల బైక్‌ల గురించి తెలుసుకుందాం.

హీరో ఎక్స్‌పల్స్ 421

హీరో మోటోకార్ప్ తన కొత్త బైక్ ఎక్స్‌పల్స్ 421 ను త్వరలో మార్కెట్లో విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. ఇది కంపెనీకి అతిపెద్ద అడ్వెంచర్ బైక్. ఈ బైక్ ఇటలీలోని మిలన్‌లో జరగనున్న EICMA 2025లో ప్రదర్శించనున్నారు. ట్రేల్లిస్ ఫ్రేమ్‌పై నిర్మించబడిన Xpulse 421 ప్రీలోడ్ సర్దుబాటు, మోనోషాక్ వెనుక సస్పెన్షన్‌తో %ఖూణ% ఫ్రంట్ ఫోర్క్‌లను కలిగి ఉండే అవకాశం ఉంది. ఈ కొత్త ఎక్స్‌పల్స్ 421 కెటిఎమ్390 అడ్వెంచర్, రాయల్ ఎన్ఫీల్డ్ హిమాలయన్ 450, టీవీఎస్ అపాచీ ఆర్‌టిఎక్స్300 వంటి బైక్‌లతో నేరుగా పోటీ పడనుంది.

ట్రయంఫ్ త్రక్స్టన్ 400

ట్రయంఫ్ త్రక్స్టన్ 400తో భారత మార్కెట్లో తన 400 cc బైక్‌ల శ్రేణిని విస్తరించనుంది. కంపెనీ ప్రస్తుతం భారతదేశంలో స్పీడ్ 400, స్క్రాంబ్లర్ 400 X, స్క్రాంబ్లర్ 400 XC, స్పీడ్ T 4లను విక్రయిస్తోంది. థ్రక్స్టన్ 400, కేఫ్-రేసర్ మోడల్ అయినప్పటికీ దాని స్టైలింగ్ స్పీడ్ ట్రిపుల్ 1200 RR నుండి తీసుకోబడింది. ఈ బైక్ స్పీడ్ 400 అనేక సైకిల్ భాగాలను పంచుకుంటుందని భావిస్తున్నారు. స్పీడ్ 400 నుండి దీనిని వేరు చేయడానికి కొన్ని విలక్షణమైన అంశాలు క్లిప్-ఆన్ హ్యాండిల్‌బార్లు, బార్ ఎండ్ మిర్రర్లు, సింగిల్-పీస్ సీటు, స్కల్ప్టెడ్ ఇంధన ట్యాంక్ రూపంలో ఉంటాయి. ఈ ఏడాది చివర్లో ఈ బైక్ రిలీజ్ కానున్నది.

టీవీఎస్ అపాచీ 450

టీవీఎస్, బిఎండబ్ల్యూ 450 ప్లాట్‌ఫామ్‌పై ఆధారపడిన 450 cc వెర్షన్ అపాచీ RTR పై పనిచేస్తోంది. నివేదికల ప్రకారం.. రాబోయే టీవీఎస్ అపాచీ 450 పూర్తిగా ఫెయిర్డ్ సూపర్‌స్పోర్ట్ బైక్ అవుతుంది. TVS-BMW భాగస్వామ్యం ఇప్పటికే %==310, ౯=% 310 లతో పాటు అనేక 300 cc మోడళ్లను ఉత్పత్తి చేసింది. డిజైన్, ఫీచర్ల పరంగా కొత్త మోడల్ అధునాతనంగా ఉంటుంది.

## స్వల్పంగా దిగి వచ్చిన పసిడి ధరలు..



భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. పసిడి ప్రియులు బంగారం కొనడానికి అసలు వెనకాడరు. ఎంత ధర ఉన్న కొనుగోలు చేస్తారు. ఇరాన్ %-% ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో బంగారం పై ఇన్వెస్ట్మెంట్ చేయడానికి బంగారం వైపు ఇన్వెస్టర్లు చూస్తున్నారు. ఈ కారణంగానే బంగారం ధర మళ్లీ లక్ష మార్కు దాటేసింది. రెండు నెలల క్రితం లక్ష మార్కు దాటిన బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి.. మళ్లీ లక్ష దాటింది. బులియన్ మార్కెట్లో బంగారం, వెండికి ఎల్లప్పుడు డిమాండ్ ఉంటుంది. అందుకే బంగారం ధరలు ఒక రోజు పెరుగుతే, మరుసటి రోజు తగ్గుతాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ ప్రధాన నగరాల్లో సోమవారం (జూన్ 16వ తేదీ) ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. తెలుసుకుందాం..

ప్రధాన నగరాల్లో బంగారం ధరలు చూస్తే..

చెన్నైజి
24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,670
22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 93,190

ముంబై
24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,670
22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.93,190

ఢిల్లీజి
24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,820
22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 93,340

హైదరాబాద్‌జి
24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,670
22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.93,190

విజయవాడజి
24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,670
22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.93,190

## త్వరలో మార్కెట్లోకి రానున్న కార్లు..




కొన్ని నెలల్లో భారత కార్ల మార్కెట్లోకి అనేక కొత్త కార్లు విడుదల కానున్నాయి. మహీంద్రా నుండి విన్‌ఫాస్ట్ వంటి కొత్త కంపెనీలు కొత్త మోడళ్లను పరిచయం చేయడానికి సిద్ధమవుతున్నాయి. రాబోయే 9-12 నెలల్లో విడుదల కానున్న కార్లు ఇప్పటికే టెస్టింగ్ టైం లో కనిపించాయి. కొత్త కార్ల జాబితాను గురుంచి తెలుసుకుందాం.

నెక్స్ట్-జెన్ మహీంద్రా బొలెరో

మహీంద్రా తన తదుపరి తరం బొలెరోను మార్కెట్లోకి విడుదల చేయబోతోంది. ఈ ఏడాది ఆగస్టులో దీనిని విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈసారి ఈ %ూఖఎ%లో అనేక మార్పులను చూడవచ్చు. డిజైన్ నుండి ఇంటీరియర్ వరకు అప్‌గ్రేడ్ చేయవచ్చు. కొత్త బొలెరో 1.5%ూ% డీజిల్ ఇంజిన్ తో వస్తుంది. భద్రత కోసం..ఈ కారులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు, ABS + EBD సౌకర్యాన్ని కూడా కలిగి ఉంటుంది. ఈ వాహనం ధర దాదాపు 10 లక్షలు ఉండవచ్చు.

నెక్స్ట్-జెన్ హ్యుందాయ్ వెన్యూ

హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఈ ఏడాది కాంపాక్ట్ %ూఖఎ% విభాగంలో తన ప్రసిద్ధ %ూఖఎ% వెన్యూను విడుదల చేయవచ్చు. కొత్త వెన్యూ డిజైన్‌లో కొత్తదనం కనిపిస్తుంది. కొత్త వెన్యూ డిజైన్‌లో క్రెటా, అల్కాజార్‌ల ప్రేరణ పొందిందనితెలుస్తోంది. ఇందులో 1.2%ూ% పెట్రోల్, 1.0%ూ% టర్బో పెట్రోల్ ఇంజన్లు కలిగి ఉంటాయి. వెన్యూలో 1.5%ూ% డీజిల్ ఇంజిన్ కూడా ఉంటుందని సమాచారం. నెక్స్ట్ జెన్ వెన్యూ ధర 8 లక్షల కంటే తక్కువగా ఉండవచ్చు.ఈ ఏడాది వియత్నాం కార్ల కంపెనీ విన్‌ఫాస్ట్ పండుగ సీజన్‌లో ఇండియాలో తన రెండు కొత్త కార్లను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ తమిళనాడులో తన స్థానిక ప్లాంట్‌ను సిద్ధం చేస్తోంది. ఈ సంవత్సరం కంపెనీ VF6, VF 7 ఎలక్ట్రిక్ కార్లను పరిచయం చేస్తుంది. ఈ కార్లు 59.6 kWh, 75.3 ఎెౌష్ట్ర% బ్యాటరీ ప్యాక్‌లను కలిగి ఉంటాయి. పూర్తిగా ఒకసారి ఛార్జ్ చేస్తే.. 480 కి.మీ వరకు ప్రయాణిస్తుంది.

## హోమ్ లోన్ వడ్డీ రేట్లు తగ్గించిన ఎస్‌బిఐ




ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకింగ్ సంస్థ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా( ఎస్‌బిఐ) రుణ గ్రహీతలకు తీపికబురు చెప్పింది. ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించిన నేపథ్యంలో హోమ్‌లోన్స్‌పై వడ్డీ రేట్లను తగ్గించింది.

ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ ఆధారిత లెండింగ్ రేట్( ఇబిఎల్‌ఆర్)లో50 బేసిస్ పాయింట్ల కోత పెట్టింది. సవరించిన వడ్డీ రేట్లు జూన్ 15నుంచి అమలులోకి రానున్నాయి.ఆర్‌బిఐ ప్రకటన నేపథ్యంలో ఇప్పటికే పలు బ్యాంకులు వడ్డీరేట్ల ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రిజర్వ్ బ్యాంక్ తాజాగా రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో వడ్డీ రేట్లను ఎస్‌బిఐ సవరించింది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ రేటును (ఇబిఆర్)8.65 శాతంనుంచి 8.15 శాతానికి తగ్గించింది. హోమ్‌లోన్, ఎంఎస్‌ఎంఇ, రిజర్వ్ బ్యాంక్ సూచించిన కొన్ని రుణాలకు ఇబిఎల్‌ఆర్ వర్తిస్తుంది. రుణ గ్రహీత సిబిల్ స్కోర్ ఆధారంగా 7.508.45 మధ్య హోమ్ లోన్స్ లభిస్తాయి. ఇప్పటికే రుణాలు తీసుకున్న వారితో పాటుగా కొత్తగా తీసుకునే వారికీ ఈ ప్రయోజనం చేకూరనుంది.

హోమ్‌లోన్ వడ్డీరేట్లతో పాటుగా స్పెషల్ ఎఫ్‌డి స్కీమ్‘ అమృత్ వృష్టి’ వడ్డీ రేట్లనూ ఎన్‌బిఐ సవరించింది.ఈ స్కీమ్‌లో ఇదివరకు ఇస్తున్న వడ్డీరేటులో 25 బేసిస్ పాయింట్లు కోతపెట్టింది. ఇకపై 444 రోజుల కాలవ్యవధి కలిగిన ఈ పథకంలో సాధారణ పౌరులకు 6.60 శాతం వడ్డీ లభిస్తుంది. సీనియర్ సిటజన్లకు 7.10 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.20 శాతం వడ్డీ లభిస్తుంది.

## ఫ్లిప్‌కార్ట్ జూన్ ఎపిక్ సేల్..




ప్రసిద్ధ ఇ-కామర్స్ వెబ్‌సైట్‌లు ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ ఒకదానితో ఒకటి పోటీ పడటానికి ఎప్పటికప్పుడు ఆఫర్లను ప్రకటిస్తాయి. ఈ సమయంలో అనేక ఉత్పత్తులపై ధర తగ్గింపుతో పాటు ఇతర ఆఫర్‌లు కూడా అందుబాటులో ఉంటాయి.అయితే, ఫ్లిప్‌కార్ట్‌లో జూన్ ఎపిక్ సేల్ జూన్ 12, 2025 నుండి ప్రారంభమైంది. ఈ సేల్‌ను జూన్ 18, 2025 వరకు సద్వినియోగం చేసుకోవచ్చు. జూన్ ఎపిక్ సేల్ ఆరు రోజుల పాటు కొనసాగుతుంది. ఈ సమయంలో గృహోపకరణాలను చౌకగా కొనుగోలు చేయవచ్చు. అంతేకాకుండా.. ఫ్రిజ్, వాషింగ్ మెషిన్, ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, స్మార్ట్‌వాచ్ మొదలైన వాటిని చౌకగా కొనుగోలు చేయవచ్చు.ఫ్లిప్‌కార్ట్‌లో జూన్ ఎపిక్ సేల్ లో స్మార్ట్‌ఫోన్‌లపై డిస్కౌంట్‌లు ఉన్నాయి. ఈ సేల్ కింద ఇన్ఫినిక్స్ ఫోన్‌లను చౌకగా కొనుగోలు చేయవచ్చు. నథింగ్స్ %జవీఖీ% ఫోన్ 2 ప్రో స్మార్ట్‌ఫోన్ కూడా 16-17 శాతం వరకు తగ్గింపుతో అందుబాటులో ఉంది. వివిధ బ్రాండ్‌ల ఫోన్‌లు అప్పుడప్పుడు డిస్కౌంట్‌లతో అందుబాటులో ఉన్నాయి. కాగా, రియల్ మీ %్రూ35 5+%పై 20 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు.ఈ సేల్‌లో ల్యాప్‌టాప్‌లను 44 శాతం వరకు తగ్గింపుతో కొనుగోలు చేయవచ్చు. హెచ్‌పి, లెనోవో, ఏసర్, ఆసుస్, డెల్ కంపెనీల ల్యాప్‌టాప్‌లపై 44 శాతం వరకు తగ్గింపు ఇవ్వబడుతోంది. .ఆపిల్ మ్యాక్‌బుక్ ఎయిర్ ను 5 శాతం వరకు తగ్గింపుతో కొనుగోలు చేయవచ్చు. వివిధ మోడళ్ల ల్యాప్‌టాప్‌లు వివిధ డిస్కౌంట్‌లతో అందుబాటులో ఉన్నాయి.నాయిస్ స్మార్ట్‌వాచ్ భారీ తగ్గింపుతో అమ్ముడవుతోంది. వివిధ ఫీచర్లు, ప్రత్యేకతలతో వచ్చే స్మార్ట్‌వాచ్‌లను 68 శాతం నుండి 80 శాతం వరకు తగ్గింపుతో కొనుగోలు చేయవచ్చు. బ్యాంక్, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లు కూడా అందుబాటులో ఉన్నాయి. శామ్‌సంగ్ స్మార్ట్ వేరబుల్స్‌పై 60 నుండి 65 శాతం వరకు తగ్గింపు ఇవ్వబడుతోంది.ఎక్కువ తగ్గింపుతో వాషింగ్ మెషిన్ లేదా ఫ్రిజ్‌ను కొనుగోలు చేయాలని ఆలోచిస్తుంటే.. ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు. ఫ్లిప్‌కార్ట్ జూన్ ఎపిక్ సేల్‌లో 29 శాతం వరకు తగ్గింపుతో ఫ్రిజ్‌ను కొనుగోలు చేయవచ్చు. వాషింగ్ మెషిన్‌పై 40 శాతం వరకు తగ్గింపు అందుబాటులో ఉంది.

# జాతీయం – అంతర్జాతీయం

## ప్రధాని మోడీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం



నికోసియా (సైప్రస్): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సైప్రస్ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం (జూన్ 16)న సైప్రస్‌లో అత్యున్నత పురస్కారం అయిన గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకారియోస్ III తో ప్రధాని మోడీని సత్కరించారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ నుండి మోడీ ఈ అవార్డును అందుకున్నారు. ఈ గౌరవాన్ని పురస్కారాన్ని స్వీకరిస్తూ.. అవార్డును ఇరు దేశాల మధ్య స్నేహానికి అంకితం చేస్తున్నట్లు ప్రదాని మోడీ ప్రకటించారు. ఆర్డర్ ఆఫ్ మకారియోస్ III అనేది సైప్రస్ మొదటి అధ్యక్షుడు ఆర్చ్ బిషప్ మకారియోస్ III పేరు మీద ఉన్న దేశం సైప్రస్ అందించే సీనియర్ ఆర్డర్ ఆఫ్ నైట్‌హుడ్. కాగా, మూడు దేశాల పర్యటనలో భాగంగా ఈరోజు మోడీ సైప్రస్‌లో పర్యటిస్తున్నారు.

## అతి భారీ వర్షాలు..
## కర్ణాటక, కేరళ, గోవాకు రెడ్ అలర్ట్ జారీ



న్యూఢిల్లీ: కర్ణాటక తీరప్రాంతం, కేరళ, గోవాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ సోమవారం భారత వాతావరణ శాఖ (%×వీణ%) రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకునే అవకాశం ఉందని.. లోతట్టు ప్రాంతాల నివాసితులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశాలో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరాఖండ్‌లో వారం పాటు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉండటంతో ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ అమలులో ఉంది. వర్షాల కారణంగా తమిళనాడు, కేరళలోని కొన్ని జిల్లాల్లో ఇవాళ పాఠశాలలకు సెలవు ప్రకటించారు. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా తమిళనాడులోని నీలగిరి జిల్లాలో, ఊటీ (ఉదగమండలం), కుంద, గూడలూర్, పండలూర్ తాలూకాలలోని పాఠశాలలకు జిల్లా యంత్రాంగం సెలవు ప్రకటించింది. ఇక, కేరళలో ఆదివారం నుండి చాలా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. జూన్ 18 వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని %×వీణ% అంచనా వేసింది. ఇప్పటికే ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్‌లు అమలులో ఉండగా.. మరో ఆరు జిల్లాలు ఆరెంజ్ అలర్ట్‌లో ఉన్నాయి. త్రిస్సూర్, పాలక్కాడ్, కన్నూర్, వయనాడ్, మలప్పురం, కొట్టాయం, కోజికోడ్, ఇడుక్కి, ఎర్నాకుళం, పతనంతిట్ట, కాసరగోడ్ జిల్లాల కలెక్టర్లు ఈరోజు అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. జూన్ 18 వరకు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు.

## ఇజ్రాయెల్ దాడులు.. బంకర్‌లో తలదాచుకుంటున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ..!

న్యూ డిల్లీ జూన్ 3 : ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం మరింత ముదురుతున్నది. క్షిపణులు, డ్రోన్లతో ఇరు దేశాలు దాడులు ప్రతిదాడులకు పాల్పడుతున్నాయి. ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించింది. దీంతో టెహ్రాన్ సైన్యానికి చెందిన అత్యున్నత అధికారులతోపాటు పదుల సంఖ్యలో అణు శాస్త్రవేత్తలు మృతిచెందారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ని కూడా లక్ష్యంగా చేసుకొని ఐడీఎఫ్ దళాలు దాడులు చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఖమేనీ, ఆయన కుటుంబ సభ్యులను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత వారు ఈశాన్య టెహ్రాన్‌లోని అండర్‌గ్రౌండ్ బంకర్‌లో తలదాచుకుంటున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఇక ఇజ్రాయెల్ దాడులకు ఇరాన్ కూడా అదేరీతిలో ప్రతిస్పదిస్తున్నది. ఇజ్రాయెల్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తున్నది. ఈ బాలిస్టిక్ క్షిపణుల దాడిని ఇజ్రాయెల్ గొప్పగా చెప్పుకునే ఐరన్ డోమ్ కూడా అడ్డుకోలేకపోయింది. శత్రుదుర్భేధ్య రక్షణ వ్యవస్థగా చెప్పుకునే దానిని ఇరాన్ క్షిపణులు చీల్చుకుంటూ వెళ్లి ఇజ్రాయెల్ భూభాగంలో



పడుతున్నాయి. దీంతో ప్రధాన నగరాలైన టెల్ అవీవ్, జెరూసలెంలో భారీ నష్టాన్ని మిగులుస్తున్నాయి. ఇరాన్ క్షిపణి దాడులతో జెరూసలెంలో సైరైన్ మోతలు వినిపించినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. అదేవిధంగా జెరూసలెం, టెల్ అవీవ్ మీదుగా క్షిపణులు దూసుకొచ్చాయని వెల్లడించింది. వాటిలో కొన్ని క్షిపణులను మధ్యలోనే తాము కూల్చివేశామని పేర్కొంది. సౌత్‌వెస్ట్ రీజియన్‌లో ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేశామని ప్రకటించింది. అయితే హైఫా పట్టణంలో భారీగా మంటలు ఎగసిపడటం కనిపించిందని అంతర్జాతీయ మీడియా ఆర్టీ ఇంర్నేషనల్ వెల్లడించింది. ఈ దాడుల్లో నలుగురు గాయపడ్డారని తెలిపింది.

తదుపరి టార్గెట్ ఖమేనీ.. !

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తున్నట్టు మీడియా కథనాలు వెలువరించాయి. తమ తదుపరి లక్ష్యంగా ఆయన మారవచ్చునని ఒక సీనియర్ అధికారి వాల్‌స్ట్రీట్ జర్నల్‌కు తెలిపారు. ఇరాన్ స్వచ్ఛందంగా తన అణు కార్యక్రమాన్ని తొలగించుకునే వరకు లేదా దానిని ఇరాన్ పునర్‌నిర్మించుకోవడం అసాధ్యంగా మారినప్పుడు మాత్రమే ఈ సంక్షోభానికి తెర పడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఖమేనీ హత్య ప్రణాళికను వీటో చేసిన ట్రంప్ ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హత్య చేయాలనే ఇజ్రాయెల్ ప్రణాళికను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వీటో చేశారని ఇద్దరు అమెరికా అధికారులు తెలిపారు. దీనిపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును ప్రశ్నించగా తాను దానిలోకి వెళ్లబోవడం లేదని తెలిపారు. ఇరాన్‌పై దాడుల గురించి అమెరికాకు ముందస్తు సమాచారం అందజేసినట్టు ఆయన తెలిపారు.

## ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలి.

హైదరాబాద్ జూన్ 16:ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు విజ్ఞప్తి చ్జేసారు. ఈ మేరకు గాంధీ భవన్ లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం లో పిసిసి ప్రతినిధుల బృందం ఆయిల్ శీడ్స్కార్పొరేషన్చర్మెన్ జంగా రాఘవ రెడ్డి, పిసిసి వికలాంగుల చర్మెన్ వీరయ్య లను కలిసి వినతి పత్రం సమర్పించారు. %ూా×జజ% మానిఫెస్టో హామీ ప్రకారం అప్పటి కాంగ్రెస్స్ ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ అవకాశాలు ఇవ్వాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఛత్తీస్గఢ్ , రాజస్థాన్ ఇటీవల తమిళనాడు రాష్ట్రాల్లో అధికారిక గజెట్, బిల్లు చట్టాల ప్రతులను, %ూా×జజ% మానిఫెస్టో కాపీని, చట్టంలోని ముఖ్య వివరాలనులి ఆమెకు అందించడం జరిగింది. ఇటీవల తమిళనాడులో కూడా ముఖ్యమంత్రి వికలాంగులకు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్లు ప్రకటన చేసిన వివరాలు కూడా %వవ% సందర్బంగా వివరించారు. ఈ సందర్బంగా అన్ని వివరాలు అందిస్తూ, రాష్ట్రంలో 21 రకాల 20 లక్షల వికలాంగులు దాదాపు 80 లక్షల కుటుంబ సభ్యుల ఓట్ల ప్రభావం ఉంటుందని ఆమెకు వివరించారు. త్వరలో క్యాబినెట్ ఆమోదం, కానీ గజిట్, ఆదేశాలు చట్ట సవరణకి వెంటనే చర్యలు తీసుకోవాలని వికలాంగుల సంఘాల నెట్ వర్క్ %ఘుఎ% వివరించారు. వెంటనే %జవీ% గారితో చర్చించి అధికారిక ఆదేశాలు ఇచ్చి తెలంగాణలో పంచాయితీ మున్సిపాలిటీ స్థానిక సంస్థల్లో మొత్తం 26000 వికలాంగులకు, ప్రత్యేకంగా మహిళలు 13000 మందికి రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వికలాంగుల వారి కుటుంబాల ఓట్లు దాదాపు 80 లక్షల మద్దతు ఉండాలంటే వెంటనే క్యాబినెట్ ఆమోదం, గవర్నర్ ఆర్డినెన్సు, ఆదేశాలు జారీ చేసే విధంగా



చర్యలు తీసుకోవాలని కోరారు. కలిసిన వారిలో వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు గారు తో పాటు రాష్ట్ర వికలాంగుల సంఘం నాయకులూ గుత్తికొండ కిరణ్, మల్లికార్జున్, రమేష్ , జోకుశ్రీనూ, గోదా యశోద, నాగరాజు బృందం వారిలో ఉన్నారు.

## ఉమెన్స్ వన్డే ప్రపంచ కప్ షెడ్యూల్ ప్రకటన.




న్యూఢిల్లీ: ఉమెన్స్ వన్డే ప్రపంచ కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. సెప్టెంబర్ 30న మహిళల వన్డే ప్రపంచ కప్ ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నమెంట్ కు భారత్ ఆతిథ్యం ఇస్తుంది. %దీజజ×%(భారత క్రికెట్ నియంత్రణ బోర్డు), %ూజదీ% (పాకిస్తాన్ క్రికెట్ బోర్డు) అంగీకారంతో హైబ్రిడ్ ఒప్పందంలో భాగంగా పాకిస్తాన్ తమ టోర్నమెంట్ మ్యాచ్‌లను కొలంబోలో ఆడుతుంది. ఈ పోటీలోని మొదటి మ్యాచ్‌లో సెప్టెంబర్ 30న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో భారత– శ్రీలంక జట్లు తలపడతాయి. ఇక, అక్టోబర్ 5న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో భారత్–పాకిస్తాన్ మధ్య హై–ఆక్టేన్ పోరు జరుగుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియా తన తొలి మ్యాచ్ లో అక్టోబర్ 1న ఇండోర్‌లోని హొల్కర్ స్టేడియంలో న్యూజిలాండ్ ను ఢీకొట్టనుంది. అలాగే, అక్టోబర్ 8న కొలంబోలో పాకిస్తాన్‌తో.. అక్టోబర్ 22న ఇండోర్‌లో చిరకాల ప్రత్యర్థి ఇంగ్లాండ్‌తో ఆస్ట్రేలియా తలపడనుంది.

28 లీగ్ మ్యాచ్‌లు ఈ మెగా టోర్నమెంట్ లో మొత్తం 28 లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. గ్రూప్ దశ తర్వాత మూడు నాకౌట్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లు బెంగళూరు, ఇండోర్, గౌహతి, విశాఖపట్నం, కొలంబోలో జరగనున్నాయి. ఇక, మొదటి సెమీ–ఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 29న గౌహతి లేదా కొలంబోలో జరుగుతుంది. పాకిస్తాన్ నాకౌట్ దశలకు అర్హత సాధిస్తేనే ఈ మ్యాచ్ కొలంబోలో జరుగుతుంది. రెండవ సెమీ–ఫైనల్ అక్టోబర్ 30న.. చివరి మ్యాచ్ నవంబర్ 2న బెంగళూరు లేదా కొలంబోలో జరగనుంది. 2013 తర్వాత తొలిసారిగా 2013 తర్వాత మహిళల వన్డే ప్రపంచ కప్‌ను భారత్ నిర్వహించడం ఇదే తొలిసారి. ఇక, భారత్ తోపాటు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక వంటి జట్లు పోటీకి ప్రత్యక్ష అర్హత సాధించాయి. పాకిస్తాన్, బంగ్లాదేశ్ క్వాలిఫయర్స్ ద్వారా తమ స్థానాన్ని సంపాదించుకున్నాయి.

## ప్రథమ స్వాతంత్ర్య సమర యోధురాలు ఝాన్సీ లక్ష్మీబాయి



ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. ఉత్తర, మధ్య భారత దేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది. 1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు.

ఉత్తర భారత దేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది. భారత దేశంలోని బ్రిటిష్ పరిపాలనలో ఝాన్సీ కీ రాణి గ ప్రసిద్ధికెక్కినది. 1857 లో భారత దేశ తిరుగుబాటు దార్లలో ముఖ్యమైన వాళ్ళలో ఆమె ముఖ్యమైనది. ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక. ఆమె 1828వ సంవత్సరం నవంబరు19 న మహారాష్ట్ర కు చెందిన సతారలో ఒక కర్హాడీ బ్రాహ్మణుల వంశంలో వారణాసిలో విక్రమ నామ సంవత్సరం బహుళ పంచమీ నాడు జన్మించింది. లక్ష్మీబాయికి 13 ఏళ్ళ వయసు లోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో వివాహమైంది. దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది. అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది. 1851లో లక్ష్మీబాయికి ఒక కుమారుడు జన్మించాడు. అయితే ఆ పిల్లవాడు నాలుగు నెలల వయసులోనే కన్ను మూశాడు. 1853 లో గంగాధర రావుకు అనారోగ్యం సోకింది. వేరే బిడ్డను ఎవరినైనా దత్తత తీసుకోమని అందరూ సలహ ఇచ్చారు. దాంతో ఆయనకు దూరపు బందువైన వాసుదేవ నేవల్కర్ కుమారుడైన దామోదర్ రావు అనే పిల్లవాడిని చని పోవడానికి కేవలం ఒక్క రోజు ముందుగానే దత్తత తీసుకున్నారు. 1853, నవంబర్ 21 వ తేదీన గంగాధరరావు మరణించాడు.

హిందూ సాంప్రదాయం ప్రకారం దామోదర్ రావు రాజ్యానికి వారసుడు కావల్సి ఉన్నా బ్రిటీష్ ప్రభుత్వం అందుకు అంగీకరించ లేదు. దామోదర్ రావు రాజా కు రక్త సంబంధం కానందు వలన అంటే దత్త సంబంధం కావున, ఈస్ట్ ఇండియా కంపనీ గవర్నర్ జనరల్ లార్డ్ డల్ హౌసి, సిద్ధాంతం ప్రకారం రావు సింహాసనాన్ని అధిష్టించే అధికారం లేదని అతనిని నిరాకరించాడు. రాణి ఝాన్సీని ఇవ్వకూడదని నిశ్చయించు కొన్నది. ఆమె తన సైన్యాన్ని బలపర్చి, తమకు తాముగా వచ్చిన వాళ్ళను పోగుచేసి ఒక సేనను తయారు చేసింది. మహిళలకు కూడా యుద్ధ శిక్షణ ఇవ్వబడింది. యుద్ధ వీరులైన గులాం గాస్ ఖాన్, దోస్త్ ఖాన్, ఖుదా బక్ష్, లాల భు బక్షి, మోతీ బాయి, సుందర్ – ముందర్, ఖాసి బాయి, దీవాన్ రఘునాథ్ సింగ్, దీవాన్ జవహర్ సింగ్ రాణి బలగంలో ఉన్నారు. అలా జరిగిన యుద్ధంలో లక్ష్మీబాయి 1858 జూన్ 17 న గ్వాలియర్ లో యుద్ధ సమయములో మరణించింది.

గ్వాలియర్ యుద్ధం గురించి జనరల్ రోస్ ప్రస్తావిస్తూ విప్లవ కారుల్లోకెల్లా ఆమే అత్యంత ధైర్య సాహసాలతో పోరు సల్పిందని కితాబిచ్చాడు. ఆమెకున్న ధైర్యము, పరాక్రమము, వివేకము, భారత దేశంలో 19 వ శతాబ్దములో మహిళలకున్న అధికారం పై ఆమెకున్న ముందుచూపు, ఆమె చేసిన త్యాగాలు ఆమెను స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రసిద్ధ వ్యక్తిగా నిలిపింది. "జోన్ ఆఫ్ ఆర్క్" లాగా ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయింది.

# చక్కని ఆరోగ్యం

## గర్భిణులు చేపలు తినకుంటే ప్రమాదమే!

### -చేపలు తినకుంటే ముందస్తు ప్రసవం




ఆరోగ్యానికి చేపలు చేసే మేలు గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. గర్భిణులకు చేపలు ఎంత మేలు చేస్తాయో తాజా పరిశోధనలో మరోమారు వెల్లడైంది. గర్భం దాల్చిన తొలి నాళ్లలో చేపలు తినకుంటే ముందస్తు ప్రసవం అయ్యే ప్రమాదం ఉందని తాజా పరిశోధనలో తేలింది. బోస్టన్‌లోని హార్వర్డ్ టీహెచ్ చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, కోపెన్‌హగెన్‌లోని స్టేటెన్స్ సీరమ్ ఇనిస్టిట్యూట్ నిర్వహించిన పరిశోధనలో ఈ విషయం వెలుగుచూసింది. గర్భం దాల్చిన తొలినాళ్లలో చేపలను ఆహారంగా తీసుకోని వారిలో శిశువుకు హాని జరిగే అవకాశం ఉందని పరిశోధనకారులు తేల్చారు. ఇతరులతో పోల్చినప్పుడు వీరిలో నెలలు నిండకుండానే ప్రసవించే ముప్పు పది రెట్లు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. నెలలు నిండకుండా ప్రసవం అయిన 376 మంది, సాధారణ ప్రసవం అయిన 348 మంది మహిళల రక్తనమూనాలను విశ్లేషించడం ద్వారా పరిశోధకులు ఈ అంచనాకు వచ్చారు. నెలలు నిండకుండానే ప్రసవించిన మహిళల్లో ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్ 1.6 శాతం తక్కువగా ఉన్నాయని తెలిపారు. కాబట్టి గర్భం దాల్చిన తొలి వారం నుంచి చేపలను సరిపడా మోతాదులో తీసుకోవాలని సూచించారు.

## పొడి దగ్గును తగ్గించే అద్భుతమైన చిట్కాలు..!



సాధారణంగా మనలో కొందరికి ఏ కాలంలో అయినా సరే పొడి దగ్గు వస్తుంటుంది. పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు చాలా మంది పొడిదగ్గుతో సతమతం అవుతూ ఉంటారు. మనం తీసుకునే శ్వాస క్రియలకు ఆటంకం ఏర్పడినప్పుడు దగ్గు వస్తుంది. ఇది ఎక్కువగా వాతావరణ మార్పుల వలన , శీతలపానీయాలను ఎక్కువగా తాగడం వలన వస్తుంది. అయితే ఇలాంటి పొడి దగ్గు తగ్గాలంటే.. అందుకు కింద తెలిపిన చిట్కాలను పాటించాలి. దీంతో దగ్గు సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. మరి ఆ చిట్కాలు ఏమిటంటే... పొడి దగ్గు భాదిస్తున్నపుడు అల్లం టీని తీసుకోవడం వల్ల దగ్గు నుండి ఉపశమనం పొందవచ్చు. చిటికెడు పసుపు, నిమ్మరసం, తేనె కలిపిన మిశ్రమాన్ని మూడు పూటలా తీసుకోవాలి. అర టీ స్పూన్ శొంటి పొడిని ఒక టీ స్పూన్ తేనెలో కలిపి తీసుకుంటే దగ్గు నుండి ఉపశమనం లభిస్తుంది.పొడి దగ్గుతో భాదపడుతూ ఉంటే అర టీ స్పూన్ ఇంగువపొడి , ఒక టీ స్పూన్ తాజా అల్లం రసం , ఒక టేబుల్ టీ స్పూన్ తేనె లను బాగా కలిపి ఆ మిశ్రమాన్ని రోజుకు రెండు పూటలా తీసుకోవడం వల్ల దగ్గును తగ్గించుకోవచ్చు. కరక్కాయ కూడా పొడి దగ్గును తగ్గించడంలో దోహద పడుతుంది. కరక్కాయ ముక్కను బుగ్గన పెట్టుకొని ఆ రసాన్ని మింగుతుంటే పొడి దగ్గు వెంటనే తగ్గిపోతుంది.పాలలో మిరియాల పొడి వేసుకొని తాగితే దగ్గు నుండి ఉపశమనం పొందవచ్చు. తులసి ఆకులను వేడి నీటిలో వేసి బాగా మరిగించి ఆ కషాయాన్ని తాగడం ద్వారా దగ్గును తగ్గించుకోవచ్చు. తమలపాకులను నమలడం వల్ల కూడా పొడి దగ్గు నుంచి విముక్తి పొందవచ్చు.

## జీడిపప్పుతో ఆరోగ్య ప్రయోజనాలు



జీడిపప్పు, వెన్న లాంటి రుచిని కలిగి ఉండే గింజల రకానికి చెందినదిగా ఉంటుంది. భారతదేశంలో జీడిపప్పును, నల్ల ఉప్పుతో కలిపి స్నాక్స్ వలె తీసుకునే అలవాటు ఉంటుంది. జీడిపప్పు దట్టమైన పోషకాలతో కూడుకుని, అనేక ఆరోగ్య ప్రయోజనాల గనిగా ఉంటుంది. జీడిపప్పు స్వీట్ ఫ్లేవర్ను కూడుకుని, స్థిరమైన సున్నితత్వాన్ని కలిగి ఉంటుంది. ఇవి వైవిధ్యమైన గింజలుగా చెప్పబడుతాయి. ఎందుకంటే వీటిని పచ్చిగా లేదా కాల్చి, ఉప్పును జోడించి, లేదా ఉప్పు జోడించకుండా, ఏరూపంలోనైనా తీసుకోవచ్చు. అంతేకాకుండా, జీడిపప్పుతో పాలు, సోర్ క్రీమ్, జీడిపప్పు వెన్న, మరియు క్రీమ్ సాస్ వంటి ఇతర డైరీ ప్రత్యామ్నాయాలను తయారుచేయడానికి కూడా ఈ గింజలను వినియోగించడం జరుగుతుంది. ఔషధ మరియు పారిశ్రామిక ఉపయోగాలకు వినియోగించే జీడిపప్పు మొక్కల భాగాలు, ఈ క్రింది విధంగా ఉన్నాయి : జీడిపప్పు చెట్టు (ముంతమామిడి చెట్టుగా వ్యవహరించడం జరుగుతుంది) బెరడు మరియు ఆకు – వీటిని డయేరియా మరియు వంటి నొప్పుల చికిత్సలో ఉపయోగించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రత్యేకించి, ముంతమామిడి ఆకుసారాన్ని రక్తంలోని చక్కెరలను తగ్గించడానికి, మరియు బెరడును నోటి పూతల చికిత్సలో ఉపయోగించడం జరుగుతుంది. జీడిపప్పు పెంకులోని ద్రవం – దీనిలో ఔషధ మరియు యాంటీ బయాటిక్ గుణాలు అధికంగా ఉంటాయి. మరియు కుష్టు(లెప్రసీ), మొలలు, స్కర్వీ, గొంతు అల్సర్లు, మరియు తామర వంటి చికిత్సలో ఉపయోగించడం జరుగుతుంది. జీడిపప్పు విత్తనాలు మరియు కాండం –

పగిలిన మడమలను నయం చేయడానికి జీడిపప్పు విత్తనాల నూనెను విరివిగా వాడడం జరుగుతుంది. జీడిమామిడి కాండం నుంచి సేకరించిన గమ్ ను పుస్తకాలకు, చెక్కకు వార్నిష్ గా వినియోగిస్తారు. ముంత మామిడి పండు – ఇది యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను అత్యధికంగా కలిగి ఉండే పండ్లుగా ఉంటాయి. మరియు కడుపులో అల్సర్ల చికిత్సలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ముంత మామిడి పండు నుండి సేకరించిన రసాన్ని స్కర్వీ చికిత్సలో వాడడం జరుగుతుంది.

జీడిపప్పులోని పోషక విలువలు : 100 గ్రాముల పచ్చి జీడిపప్పులో 5.20 గ్రాముల నీరు, 553 కిలో కాలరీల శక్తి ఉంటాయి. అంతేకాకుండా... ,18.22 గ్రాముల ప్రోటీన్ , 43.85 గ్రాముల కొవ్వు , 30.19 గ్రాముల కార్బోహైడ్రేట్, 3.3 గ్రాముల పీచు , 5.91 గ్రాముల పంచదార , 37 మిల్లీగ్రాముల కాల్షియం, 6.68 మిల్లీగ్రాముల ఇనుము, 292 మిల్లీగ్రాముల మెగ్నీషియం, 593 మిల్లీగ్రాముల భాస్వరం, 660 మిల్లీగ్రాముల పొటాషియం , 12 మిల్లీగ్రాముల సోడియం, 5.78 మిల్లీగ్రాముల జింక్ , 0.5 మిల్లీగ్రాముల విటమిన్ సి, 0.423 మిల్లీగ్రాముల థయామిన్ , 0.058 మిల్లీగ్రాముల రైబోఫ్లేవిన్ , 1.062 మిల్లీగ్రాముల నియాసిన్, 0.417 మిల్లీగ్రాముల విటమిన్ ః6 , 25 మైక్రోగ్రాముల ఫోలేట్, 0.90 మిల్లీగ్రాముల విటమిన్ ఇ , 34.1 మైక్రో గ్రాముల విటమిన్ ఎ జీడిపప్పులో ఉండే ఆరోగ్య ప్రయోజనాలు:

1. బరువు నిర్వహణలో సహాయం : ఒక అధ్యయనం ప్రకారం, అరుదుగా గింజలను తీసుకునే మహిళలు, వారానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ సార్లు గింజలను తీసుకునే మహిళల కంటే ఎక్కువ బరువును కలిగి ఉన్నట్లుగా తేలింది. మీరు ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి ఒక క్రమప్రాతిపదికన గింజలను తీసుకోవడం ఉత్తమంగా సహాయపడగలదని మరొక అధ్యయనంలో కూడా తేలింది. ఎందుకంటే అవి మీ పొట్టను నిండుగా ఉంచి, శరీరంలో వేడి ఉత్పత్తికి దోహదం చేయగలవని చెప్పబడుతుంది. క్రమంగా జీవక్రియల వేగం పెరుగుతుంది. 2. గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడంలో : జీడిపప్పులో మోనోశాచ్యురేటెడ్ కొవ్వులు మరియు పాలీశాచ్యురేటెడ్ కొవ్వులు రెండూ ఎక్కువగానే ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్ల స్థాయిలను తగ్గించడానికి మరియు మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడానికి సహాయపడతాయి. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్, గుండెపోటు, కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ గింజలు కూడా మెగ్నీషియం యొక్క ఘనమైన వనరుగా చెప్పబడుతుంది. ఇది గుండె కండరాలను రిలాక్స్ చేస్తుంది మరియు అధిక రక్తపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 3. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో : ఎముకలు మరియు దంతాల ఆరోగ్యవంతమైన అభివృద్ధి కొరకు జీడిపప్పులోని మెగ్నీషియం, ఫాస్ఫరస్, కాల్షియం మరియు విటమిన్ కె లు అత్యావశ్యకంగా ఉంటాయి. ఎముకల నిర్మాణంలో మెగ్నీషియం కూడా ప్రధానపాత్రను పోషిస్తుంది, ఎందుకంటే ఇది ఎముకలలోని కాల్షియం శోషణలో సహకరిస్తాయి. క్రమంగా ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 4. మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తాయి : జీడిపప్పు మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదిగా సూచించడం జరుగుతుంది. జీడిపప్పు మొక్క భాగాలలో యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉన్నాయని, జీడిపప్పు విత్తనాల సారం ఇన్సులిన్ రెసిస్టెన్స్, మరియు గ్లూకోజ్ క్రమబద్ధీకరణతో ముడిపడివుందని ఒక అధ్యయనంలో కూడా తేలింది. లోన్ కావాలా? ముందుగా మీ క్రెడిట్ స్కోర్ తెలుసుకోండి. వేగంగా పెరిగిన జుట్టును చూసి హెయిర్ లాస్ డాక్టర్ విస్తు.. మరింత చదవండి 100% రిజల్ట్ కేవలం రెండు వారాల్లో 90ఎఱ బినీ 70ఐఱ బరువు తగ్గండి 5. క్యాన్సర్ ను నివారిస్తుంది : జీడిపప్పుతో సహా ఇతర చెట్టు కాయలను తరచూ తీసుకోవడం మూలంగా కేన్సర్ వచ్చే ప్రమాదాలు తగ్గుతాయని చెప్పబడుతుంది. ఎందుకంటే, ఇవి టోకోఫెరాల్స్, అనాసార్డిక్ ఆమ్లాలు, కార్డానోల్స్, కార్డోల్స్ వంటి ఫినోలిక్ సమ్మేళనాల వంటి అనామ్లజనకాలకు మంచి వనరుగా ఉంటాయి, ఇవి జీడిపప్పు యొక్క కంకులలో నిల్వ చేయబడతాయి. ఈ అనామ్లజనకాలు ఆక్సిడేటివ్ ఒత్తిడికి కారణమయ్యే ఫ్రీ రాడికల్ నష్టం నుండి శరీర కణాలను రక్షిస్తాయి. ఈ ఆక్సిడేటటివ్ స్ట్రెస్ అనునది, కణ ఉత్పరివర్తనం, ఆఔం నష్టం మరియు కేన్సర్ కణితి ఏర్పడటానికి దారితీస్తుంది.

## కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లను ఇలా గుర్తించండి..!



వేసవి కాలంలో సహజంగానే మామిడి పండ్లకు డిమాండ్ ఎక్కువగానే ఉంటుంది. అనేక రకాల జాతులకు చెందిన మామిడి పండ్లు మనకు ఈ సీజన్‌లో కనిపిస్తూ నోరూరించేలా చేస్తుంటాయి. అయితే ఇంత వరకు బాగానే ఉన్నా.. ప్రస్తుతం అనేక మంది వ్యాపారులు కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లనే విక్రయిస్తున్నారు. దీంతో అలాంటి పండ్లను మనం కొని తింటున్నాం.. అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నాం.. అయితే కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లను మనం సులభంగానే గుర్తించవచ్చు. అదెలాగంటే.కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లపై అక్కడక్కడా ఆకుపచ్చదనం ఉంటుంది. అదే సహజంగా పండిన పండ్లయితే కాయ మొత్తం ఒకే రంగులో ఉంటుంది. ముదురు ఎరుపు, పసుపు రంగులో ఈ పండ్లు ఉంటాయి. సహజంగా పండిన మామిడి పండ్లపై నొక్కితే మెత్తగా అనిపిస్తుంది. అలాగే ఆ పండ్ల తొడిమల దగ్గర మంచి వాసన వస్తుంది. కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లు లోపల అక్కడక్కడా పచ్చిగానే ఉంటాయి. దీంతో పులుపు తగులుతుంది. అదే సహజంగా పండిన పండ్లయితే రసం ఎక్కువగా వస్తుంది. అలాగే రుచి కూడా తియ్యగా ఉంటుంది. కార్బైడ్ ఉపయోగించి పండించిన పండ్లను నీటిలో వేస్తే పైకి తేలుతాయి. అదే సహజంగా పండించిన పండ్లయితే నీటిలో మునుగుతాయి.

## ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే..



నేటి ఉరుకుల పరుగుల బిజీ జీవితంలో చాలా మంది నిత్యం ఏమేం ఆహారాలను తింటున్నారో కూడా సరిగ్గా గమనించడం లేదు. కంటికి కనపడే జంక్ ఫుడ్‌ను ఎక్కువగా లాగించేస్తున్నారు. దీంతో దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. అయితే ఎలాంటి అనారోగ్యాలు రాకుండా ఉండాలంటే.. కింద తెలిపిన ఆహారాలను నిత్యం తీసుకోవాలి. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. అనారోగ్య సమస్యలు వచ్చేందుకు అవకాశం తక్కువగా ఉంటుంది. మరి ఆరోగ్యం కోసం నిత్యం తినాల్సిన ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!గ్రీన్ టీని నిత్యం తాగడం వల్ల అధిక బరువు తగ్గుతారు. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీన్ని నిత్యం తీసుకుంటే చాలా వరకు అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. బాదంపప్పులను కూడా నిత్యం తినాలి. వీటి వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుంది. డిప్రెషన్, ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బ్లూబెర్రీలను కూడా నిత్యం ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిని తినడం వల్ల మన శరీరానికి విటమిన్ సి, ఫైబర్‌లు సరిగ్గా అందుతాయి. డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. క్యాప్సికంను రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే.. క్యాన్సర్, డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. నిత్యం పెరుగు, యాపిల్స్, పాలకూర, కోడిగుడ్లను కూడా తినాలి. దీంతో శరీరానికి కావల్సిన దాదాపు అన్ని విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## నుదిటిపై మొటిమలను నివారించే



### -హోం రెమెడీస్ మరియు చిట్కాలు

మొటిమలు లేదా ఆక్నే సమస్య అనునవి మనం ఒక వయసు నుండి తరచుగా ఎదుర్కోవాల్సిన అత్యంత సాధారణ చర్మ సంబంద పరిస్థితులుగా ఉంటాయి. కానీ వయసుతో సంబంధం లేకుండా, వారి వారి ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా కూడా ఈ సమస్య తలెత్తవచ్చు. అంతేకాకుండా, కొంతమంది ఈ పరిస్థితులను అత్యంత తరచుగా ఎదుర్కొంటూ ఉంటారు కూడా. ఒక చిన్న మొటిమ కనిపిస్తేనే ఆందోళన చెందే వారు, అవి పెరుగుతున్న కొలదీ వాటిని తగ్గించుకునే ప్రయత్నంలో అనేక మార్గాలను అనుసరించడానికి సిద్దపడుతూ ఉంటారు. కొందరిలో ఈ సమస్య, వారి మానసిక స్థాయిలను సైతం ప్రభావితం చేసేలా నుదురు, భుజం వంటి భాగాలలో తీవ్రంగా విస్తరిస్తూ ఉంటాయి. ఏదిఏమైనా, ఇలా నుదురు వంటి భాగాలలో విస్తరిస్తున్న మొటిమలు లేదా, ఆక్నే సమస్యను ఎదుర్కోడానికి సహాయపడే సహజసిద్దమైన నివారణా మార్గాలు ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటాయని మరువకండి. మరిన్ని వివరాలకోసం వ్యాసంలో ముందుకు సాగండి. మీ నుదుటి మీద మొటిమలు మరియు ఆక్నే సమస్యలకు గృహ చిట్కాలు అనునవి ఖచ్చితమైన పరిష్కారంగా ఉంటాయి. ఇవి అత్యంత తక్కువ ఖర్చుతో కూడుకుని, చర్మంపై వినియోగించడానికి సురక్షితమైనవిగా ఉంటాయి.

ఇవి మీ చర్మంపై ఎటువంటి దుష్ప్రభావాలను కలిగించవు కూడా. 1. నిమ్మ రసం : నిమ్మరసంలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. అంతేకాకుండా నిమ్మరసంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కూడా ఉత్తమంగా ఉంటాయి. ఇది సమయోచితంగా చర్మంపై వర్తించినప్పుడు నుదుటిమీద మొటిమలను తొలగించగలుగుతుంది.కావలసిన పదార్ధాలు :1 టేబుల్ స్పూన్ నిమ్మరసం2 టేబుల్ స్పూన్ నీళ్ళుఅనుసరించు విధానం : ఒక గిన్నెలో నిమ్మరసం మరియు నీళ్లను రెండింటిని తీసుకుని, బాగా కలపండి. ఒక కాటన్ బాల్ ను ఈ మిశ్రమంలో డిప్ చేసి, ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయండి. 15 నిముషాలపాటు అలాగే వదిలేసిన తర్వాత ముఖాన్ని చల్లని నీటితో శుభ్రపరచండి. ఆశించిన ఫలితాలకోసం రెండు రోజులకు ఒకసారి దీనిని పునరావృతం చేయండి.2. ఆపిల్ సైడర్ వెనిగర్ :ఆపిల్ సైడర్ వెనిగర్, యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో కూడుకుని, నుదుటిమీద మొటిమలకు కారణమయ్యే బ్యాక్టీరియాను చంపడంలో ఉత్తమంగా సహాయపడుతుంది.కావలసిన పదార్ధాలు :1 టేబుల్ స్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్3 టేబుల్ స్పూన్ల నీళ్ళుఅనుసరించు విధానం : ఆపిల్ సైడర్ వెనిగర్ను కొన్ని నీళ్ళలో వేసి కలపండి. ఒక కాటన్ బాల్ ను ఈ మిశ్రమంలో డిప్ చేసి, ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయండి. రాత్రంతా అలాగే వదిలేసి, ఉదయాన్నే శుభ్రంగా కడిగేసుకోవాలి. ఆశించిన ఫలితాలకోసం ప్రతి రెండు రోజులకు ఒకసారి ఈ పద్దతిని పునరావృతం చేయండి.3. టొమాటో : టొమాటోలలో విటమిన్ సి సమృద్ధిగా ఉన్న కారణంగా, శోధ నిరోధక లక్షణాలలో ఉత్తమంగా ఉంటుంది. ఇవి నుదుటి మీద మొటిమలను తొలగించి, మీకు సున్నితమన చర్మాన్ని అందివ్వడానికి సహాయపడుతాయి.కావలసిన పదార్ధాలు :1 టొమాటోఅనుసరించు విధానం : టమోటోను సగానికి కట్ చేసి. ఒక ముక్కను తీసుకుని ప్రభావిత ప్రాంతంలో రుద్దాలి. దీనిని 15 నుండి 20 నిమిషాలపాటు విడిచిపెట్టండి. కోరుకున్న ఫలితాల కోసం రోజులో కనీసం ఒకసారి ఇలా పునరావృతం చేయండి.4. ఎగ్ వైట్ :గుడ్డులోని తెల్లసొన, మొటిమలను కలిగించే బ్యాక్టీరియాను చంపడంలో సహాయపడే లైసోసైమ్ అనే ఎంజైమ్ను కలిగి ఉంటుంది. క్రమంగా మీకు స్పష్టమైన మరియు మృదువైన చర్మాన్ని అందివ్వడంలో సహాయం చేస్తుంది

.కావలసిన పదార్ధం :1 గుడ్డుఅనుసరించు విధానం : ఒక గుడ్డును పగలగొట్టి ఒక గిన్నెలోనికి తీసుకోండి. దీనిలో తెల్లసొనను వేరు చేయండి. బ్రష్ ఉపయోగించి మీ నుదురు లేదా ప్రభావిత ప్రాంతాలలో ఎగ్ వైట్ అప్లై చేయండి. మరియు 30 నిమిషాలపాటు అలానే ఉండనివ్వండి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఆశించిన ఫలితాలకోసం రోజుకొకసారి అనుసరించండి.5. తేనె : తేనెలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉండటం వలన ఇది నుదుటి మీద ఏర్పడే మొటిమలతో పోరాడటానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, విసుగు చర్మం ఉపశమనానికి మరియు వాపును తగ్గించడానికి కూడా సహాయపడుతుంది.కావలసిన పదార్ధం :2 టేబుల్ స్పూన్స్ తేనెఅనుసరించవలసిన విధానం :కొద్దిగా ముడితేనెను చేతిలోనికి తీసుకుని ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయండి. 30 నిముషాలపాటు అలానే వదిలేసి, ఆ తర్వాత నీటితో కడిగేసుకోవాలి. ఆశించిన ఫలితాలకోసం రోజులో ఒకసారి పునరావృతం చేయండి

# సినిమా




## మోహన్ బాబుని కాల్చి చంపేస్తానన్న మోహన్ లాల్..

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందింది. భారీ పాన్ ఇండియన్ మూవీగా రూపొందిన కన్నప్ప చిత్రాన్ని జూన్ 27న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. భారీ బడ్జెట్‌తో, స్టార్ కాస్టింగ్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ విష్ణు కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయిగా మారనుంది. ఈ సినిమాలో మంచు మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండడంతో పాటు నిర్మాతగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. విశేషం ఏమిటంటే .. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి పలు ఇండస్ట్రీ స్టార్ నటులు ఈ చిత్రంలో భాగమవుతున్నారు.అందుకే ఈ సినిమాపై ఓ రేంజ్‌లో హైప్ వచ్చింది. ఇక సినిమా విడుదల సమీపిస్తున్న వేళ, మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో, తాజాగా కన్నప్ప ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కేరళలోని కొచ్చిలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మంచు విష్ణు, మోహన్ బాబు, డైరెక్టర్ ఆంటోనీ తదితర యూనిట్ సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ .. "ఇప్పటివరకు నేను కలిసిన స్వీటెస్ట్ పర్సన్స్ లో మోహన్ బాబు సర్ ఒకరు. ఆయన సుమారు 600 సినిమాల్లో నటించడం నిజంగా అద్భుతం అంటూ మోహన్ బాబుపై ప్రశంసల వర్షం కురిపించారు. ఇంతలో ఒక సరదా సంభాషణను మోహన్ బాబు.. మోహన్ లాల్‌తో షేర్ చేస్తూ .."మీరు నటించే సినిమాలో నేను విలన్‌గా నటించాలనుంది" అన్నారు. దీనికి మోహన్ లాల్ స్పందిస్తూ.."మీరే హీరో, నేనే విలన్‌గా చేస్తా.. ఆ ఛాన్స్ నాకు ఇవ్వండి" అంటూ నవ్వుతూ చెప్పారు.ఆంటోనీ ఇది సాధ్యమవుతుందా అని మోహన్ లాల్ కింద ఉన్న డైరెక్టర్ ను అడగ్గానే ఆయన ఓకే అన్నారు. వెంటనే మోహన్ లాల్ నవ్వుతూ.. "నేను విలన్ అయితే ఫస్ట్ సీన్‌లోనే మిమ్మల్ని కాల్చి చంపేస్తా అని అన్నారు. అయితే మోహన్ లాల్ ఈ మాటలు మలయాళంలో చెప్పడంతో మోహన్ బాబుకి అర్థం కాలేదు. వెంటనే విష్ణు వాటిని తెలుగులోకి అనువదించగా, మోహన్ బాబు నవ్వుతూ "వద్దు వద్దు,, అలా చేయొద్దు" అంటూ రియాక్ట్ అయ్యారు. ప్రస్తుతం ఈ సరదా సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిమానులు ఈ కాంబినేషన్‌ని తెరపై చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## లోకల్ ట్రైన్‌లో హీరోయిన్‌తో అసభ్య ప్రవర్తన..



ప్రస్తుతం దక్షిణాది సినిమా పరిశ్రమలో టాప్ హీరోయిన్లలో ఆమె ఒకరు. తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించిన ఆమె.. ఇప్పుడు తెలుగులో తొలి సినిమా చేస్తుంది. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తనకు ముంబై లోకల్ ట్రైన్ లో ఎదురైన ఓ చేదు సంఘటనను పంచుకుంది. ముంబై లోకల్ ట్రైన్ లో ప్రయాణిస్తున్న సమయంలో తనతో ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడని.. తన స్నేహితులతో కలిసి రాత్రి సమయంలో ఓ లోకల్ ట్రైన్ లో వెళ్తుండగా.. కంపార్ట్మెంట్ వద్ద ఉన్న గ్లాస్ డోర్ నుంచి ఓ వ్యక్తి తమ వైపు చూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని చెప్పుకొచ్చింది. ఆ సమయంలో తాను ఎంతో భయాందోళనకు గురయ్యానని.. ముంబైలాంటి నగరంలో మహిళల భద్రత లేదని చెప్పుకొచ్చింది. తాజాగా ఈ హీరోయిన్ కామెంట్స్ పై ముంబై పోలీసులు రియాక్ట్ అయ్యారు. ఇంతకీ ఈ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? తనే రాజాసాబ్ బ్యూటీ మాళవిక మోహనన్. ప్రస్తుతం రాజాసాబ్ చిత్రంలో నటిస్తున్న మాళవిక మోహనన్.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని చెప్పుకొచ్చింది. ఆమె కామెంట్స్ పై ముంబై పోలీసులు స్పందించారు. "మాళవిక గారు మేము మీ చెప్పిన విషయాలు చూశారు. మీకెదురైన అనుభవాన్ని పంచుకున్నారు. నగరలో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనల అనుభవాలు చాలా కాలం వరకు ప్రభావాన్ని చూపిస్తుంటాయి. నగంరోల రోజులో ఏ సమయంలోనైనా .. లేదా ఎక్కడైనా ప్రయత్నిస్తుంటే దయచేసి 112, 100 నంబర్స్ కు కాల్ చేయండి. మేము వీలైనంత త్వరగా మీకు అండగా నిలుస్తాము " అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ముంబై పోలీసుల ట్వీట్ నెట్టింట వైరలవుతుంది. ఇదిలా ఉంటే.. మాళవిక మోహనన్.. తమిళంలో సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన పెట్ట సినిమాతో ఎక్కువగా ఫేమస్ అయ్యింది. ప్రస్తుతం డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న హారర్ కామెడీ డ్రామా రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీతోనే మాళవిక తెలుగు తెరకు పరిచయం కాబోతుంది. త్వరలోనే ఈ మూవీ టీజర్ రిలీజ్ కానుంది.



## 'కాంతార' షూటింగ్‌లో నటుడు రిషబ్ షెట్టికి ప్రమాదం

కన్నడ నటుడు రిషబ్ షెట్టి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ కాంతార చాప్టర్1కి వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. గతేడాది ఈ సినిమాలో నటిస్తున్న జూనియర్ ఆర్టిస్ట్‌లు ప్రయాణిస్తున్న వ్యాన్‌కు ప్రమాదం చోటు చేసుకోగా.. ఆ తర్వాత కొన్నిరోజులకే కపిల్ అనే నటుడు నదిలో కొట్టుకుపోయి చనిపోయాడు. మరోవైపు అదే నెలలో రాకేశ్ పూజారి అనే మరో నటుడు గుండెపోటుతో కన్నుమూయగా.. నిన్న శనివారం రోజున కాంతారలో నటిస్తున్న మిమిక్రీ ఆర్టిస్ట్ కళాభవన్ నిజూ (43) సైతం గుండెపోటుతో మృతి చెందాడు. అయితే ఈ సంఘటనలు మరవకముందే మరో ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ఈ ప్రమాదంలో నటుడు రిషభ్ షెట్టి కూడా ఉండడం విశేషం. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం కర్ణాటకలోని మాణి జలాశయం వద్ద జరుగుతుండగా.. ఈ షూటింగ్‌లో పాల్గొన్న నటుడు రిషభ్‌షెట్టితో పాటు 30 మంది ఆర్టిస్ట్‌లు కలిసి ప్రయాణిస్తున్న బోట్ ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే వారందరూ ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. ఈ ఘటనలో కెమెరాతో పాటు సాంకేతిక పరికారలు కొట్టుకుపోగా.. రిషభ్‌తో పాటు పలువురు నటులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

## ప్రభాస్ 'ది రాజాసాబ్' టీజర్.. టైమ్ ఫిక్స్ చేసిన టీమ్



ఇంటర్నెట్ డెస్క్: ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా? అని ఎదురు చూస్తున్న తరుణం రాబోతోంది. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న మూవీ అప్‌డేట్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో చిత్ర నిర్మాణ సంస్థ టీజర్ అప్‌డేట్‌ను ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. జూన్ 16న టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఇప్పుడు సమయాన్ని కూడా ప్రకటించింది. జూన్ 16, ఉదయం 10.52గంటలకు టీజర్‌ను విడుదల చేయనున్నట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ తెలిపింది. ప్రభాస్ సరికొత్త అవతార్‌లో కనిపించనున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీడియోలు, పోస్టర్‌లు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి.

# రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం'

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానిదని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. " రాష్ట్రంలో ఎవరు, ఏవిధంగా చనిపోయినా.. ప్రతిపక్ష నేతలు సంబరపడుతున్నారు. విద్యార్థులు చనిపోయినా, రైతులు చనిపోయినా సంబరపడుతున్నారు. భారాస నేతలు ఫోన్ ట్యాపింగ్‌తో అరాచకం చేశారు. భార్యాభర్తలు కూడా ఫోన్‌లో స్వేచ్ఛగా మాట్లాడుకోలేని పరిస్థితి ఉండేది. సర్పంచ్‌లకు బిల్లులు పెండింగ్ పెట్టింది గత ప్రభుత్వమే. నేను సీఎం అయ్యేనాటికే సర్పంచ్ పదవీకాలం ముగిసిపోయింది. గత సీఎం అందినకాడికల్లా అప్పులు చేసి రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితికి దిగజార్చారు. రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు.

గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా పథకాలను రద్దు చేసింది. పదేళ్లపాటు వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు ఇవ్వలేదు. రైతులు వ్యయసాయంలో సోలార్ పంపుసెట్లను ఉపయోగించాలి. పేదలకు భూములు పంచింది, పట్టాలు పంచింది ఇందిరమ్మ ప్రభుత్వమే. భూ



గరిష్ఠ పరిమితి చట్టం చేసి.. దొరల వద్ద ఉన్న అధిక భూమిని సేకరించింది. ఆ భూమిని పేదలకు పంచింది ఇందిరమ్మ ప్రభుత్వమే" అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్షప్రసారం చేసింది.

**9 రోజుల్లో రైతు భరోసా పంపిణీ పూర్తి: భట్టి విక్రమార్క**

ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. " 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం" అని భట్టి తెలిపారు.

# నా అరెస్ట్ తప్పదు.. ఎవర్నీ వదలను..

-మొదటిపేజీ తరువాయి

సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు చర్చిద్దామని సవాల్ చేశారు. చర్చించే దమ్ము, ధైర్యం లేక రేవంత్ రెడ్డి పారిపోయారన్నారు. వారం కాళేశ్వరంపై ఏర్పాటు చేసిన కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరైన సమాధానాలు చెప్పారు. పార్ములా ఈ రేసు కేసులో విచారణకు మరోసారి హాజరవుతున్నారు. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు. ఇలాంటి విచారణలకు బీఆర్ఎస్ బెదిరిపోదని ఎన్ని కుట్రలైనా చేసుకోవాలంటూ సవాల్ చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. ఒకసారి కాదు వందసార్లైనా జైలుకు వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం, రేవంత్ రెడ్డిపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీ విచారణలు, కమిషన్ల వలన, రాజకీయ వేధింపుల వలన వెనక్కి తగ్గేదేలేదన్నారు. ఆరు గ్యారెంటీల అమలు మోసాన్ని ఎండబెట్టడంలో తమను ఇవేవీ ఆపలేవని స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా భారత రాష్ట్ర సమితి కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో, డిక్లరేషన్ల పేరుతో ప్రజలకు చేసిన దగాను ఎండగడుతూనే ఉంటమని స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలైనా చేసుకో రేవంత్ రెడ్డి అంటూ సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ సవాల్ చేశారు. ఫార్ములా ఈ రేసు కేసులో విచారణకు హాజరయ్యే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తాను జైలుకు వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. తెలంగాణ ప్రజల కోసం ఒకసారి కాదు వందసార్లు అయినా జైలుకు వెళ్తానని చెప్పుకొచ్చారు. ఒకటి కాదు వెయ్యి కేసులు పెట్టుకున్నా తెలంగాణ ప్రజల తరఫున కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణ అస్తిత్వానికి బీఆర్ఎస్ శ్రీరామ రక్ష అని పునరుద్ఘాటించారు. పార్ములా ఈ రేసుకు సంబంధించి పూర్తి అవగాహన ఉన్నందున మరోసారి విచారణకు రావాలని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ నోటీసులు ఇచ్చారు కేటీఆర్‌తో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహించారు. ఇందులో నిధుల చెల్లింపులో అక్రమాలు జరిగాయని ఆరోపణలతో ఏసీబీ విచారణ చేపట్టింది. ఇప్పటికే ఈ కేసులో ప్రత్యేకప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెడ్ ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ ఎన్ రెడ్డిని అధికారులు ప్రశ్నించారు. లండన్‌లో ఉన్న పార్ములా ఈ ఆపరేషన్స్ ఎఫ్ఓను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రశ్నించారు. తనను అరెస్ట్ చేసి జైలుకు పంపిస్తారని తెలుసన్నారు మాజీ మంత్రి కేటీఆర్. తనకు జైలు కొత్తేమీ కాదన్నారు. .కేటీఆర్‌ను కూడా ఇప్పటికే ఒకసారి ఏసీబీ అధికారులు విచారించారు. ఇప్పుడు మరోసారి విచారణకు రావాలనీ? గతనెల 29న నోటీసులు జారీ చేశారు. తాను విదేశాల్లో ఉన్నందున ఆ తేదీల్లో విచారణకు రాలేకపోతున్నాననీ అధికారులకు సమాచారం ఇచ్చారు. తిరిగి వచ్చిన తర్వాత దర్యాప్తునకు వస్తాని స్పష్టం చేశారు. దీంతో ఆయన విదేశాల



నుంచి తిరిగి వచ్చిన తర్వాత మరోసారి నోటీసులు జారీ చేశారు. దీంతో ఇవాళ విచారణకు హాజవుతున్నారు. 6 జనవరి 2025 న ఏసీబీ మొదటి సారి కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

# తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

## సిట్ ముందుకు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ :** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సాక్షిగా మారబోతున్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయం వద్ద ఆయన తన వాంగ్మూలం ఇవ్వనున్నారు. నవంబర్ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ ఫోన్‌ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్‌ను కేసు విచారణలో భాగంగా సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాలని జూబ్లీహిల్స్ ఏసీపీ కోరారు. పోలీసుల సూచన మేరకు ఆయన మంగళవారం హాజరుకానున్నారు. ఈ కేసులో గతంలో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును కూడా పోలీసులు విచారించారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్న రాజకీయ నాయకుల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఎస్ఐబీలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన ఒప్పుకున్నట్లు తెలిసింది. కాంగ్రెస్, బీజేపీ నాయకులపై నిఘా పెట్టినట్లు కూడా తెలుస్తోంది. గతంలో అరెస్ట్ అయిన అధికారులు ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము పనిచేశామని ఇప్పటికే సిట్ విచారణలో తెలిపారు. బీఆర్ఎస్ 2023 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేయగా.. ఆ తర్వాత ఎస్ఐబీ కార్యాలయం నుంచి హార్డ్ డిస్క్‌లు అదృశ్యమయ్యాయి.. ఈ కేసులో విచారణను వేగవంతం చేయడానికి ప్రభాకర్ రావు, మరో నిందితుడైన డీఎస్పీ ప్రణీత్ రావులను కలిపి విచారించే అవకాశం ఉంది. ఈ కేసులో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సెలబ్రిటీలు, జర్నలిస్టులు, పౌర సమాజ సభ్యులు, చివరికి న్యాయమూర్తుల ఫోన్‌లు కూడా ట్యాప్ చేయబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసులో అరెస్టయిన ప్రణీత్ రావు, సెన్సిటివ్ నిఘా డేటాను కలిగి ఉన్న హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేసి, వాటిని మూసీ నదిలో పారేసినట్లు ఒప్పుకున్నారు. ఇది కేవలం ఫోన్ ట్యాపింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకుల కదలికలు, ఆర్థిక లావాదేవీలు, అంతర్గత వ్యూహాలను పసిగట్టేందుకు అప్పటి ప్రభుత్వం చేసిన ప్రయత్నంగా భావిస్తున్నారు. ఈ కేసు విచారణలో భాగంగా మహేష్ కుమార్ గౌడ్ వాంగ్మూలం అనంతరం మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### అన్నా... చెల్లెమ్మ ప్రేమ..

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వంకుట్ల తారకరామారావు, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మధ్య రాజకీయ విభేదాలు ఇటీవల బయటపడ్డాయి. కేటీఆర్‌ను పార్టీ వారసుడిగా ప్రకటించడం కవితకు నచ్చలేదు. దీంతో డీయర్ డాడీ.. అంటూ కేసీఆర్‌కు ఓ లేఖ రాసింది. పార్టీలోని లోపాలను బయటపెట్టింది. దీంతో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇలాంటి సమయంలో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులపై కవిత స్పందించడం చర్చనీయాంశమైంది. తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత, కేటీ రామారావు (కేటీఆర్) మధ్య పార్టీ వ్యవహారాలపై విభేదాలున్నాయన్న ప్రచారం నేపథ్యంలో, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్సీ కవిత,ఫార్ములా?ఈ కేసులో కేటీఆర్‌కు యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) జారీ చేసిన తాజా నోటీసును తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాజకీయ ఉద్దేశంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రగా కవిత ఆరోపించారు. ఈ సంఘటన రాజకీయ వివాదాన్ని రేకెత్తించడమే కాకుండా, బీఆర్ఎస్?కాంగ్రెస్ మధ్య ఉద్రిక్తతను మరింత పెంచింది.కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణలో నిర్వహించిన ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు. అయితే, ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న ఆరోపణలతో ఏసీబీ, కేటీఆర్‌తోపాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పై కేసు నమోదు చేసింది. ఈ కేసులో భాగంగా, ఏసీబీ ఈ ఏడాది జనవరిలో కేటీఆర్‌ను రెండుసార్లు విచారించింది. అలాగే, జనవరి 16న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు కూడా కేటీఆర్ హాజరయ్యారు..తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, మీడియాతో మాట్లాడుతూ, ఈ నోటీసును రాజకీయ ప్రతీకారంగా అభివర్ణించారు. "మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ జారీ చేసిన నోటీసు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కుట్ర తప్ప మరొకటి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నోటీసును మళ్లీ జారీ చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు పన్నినా, వారి వైఫల్యాలను ప్రజల ముందు బయటపెడతాం," అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ స్పందన, కవిత?కేటీఆర్ మధ్య విభేదాల పుకార్లను తిప్పికొట్టడమే కాకుండా, బీఆర్ఎస్‌లో ఐక్యతను ప్రదర్శించే ప్రయత్నంగా కనిపిస్తుంది.బీఆర్ఎస్ కోణంలో.. కవిత ఆరోపించినట్లు, ఈ నోటీసు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి జారీ చేసినదిగా భావిస్తున్నారు. ఫార్ములా?ఈ కేసు గతంలోనూ వివాదాస్పదమైన నేపథ్యంలో, ఈ నోటీసు బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలహీనపరచడానికి ఉపయోగపడుతుందని వారు వాదిస్తున్నారు.ఏసీబీ కోణంలో.. ఫార్ములా?ఈ ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై చట్టపరమైన విచారణ జరుపుతున్నట్లు పేర్కొంటోంది. కేటీఆర్, అరవింద్ కుమార్‌లపై నమోదైన కేసు ఆధారంగా, విచారణను ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యతగా ఏసీబీ భావిస్తుంది.ఈ నోటీసు, తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను లేవనెత్తుతూ, ఈ నోటీసును రాజకీయ కుట్రగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది.

## వైద్య కళాశాలల్లో పూర్తి స్థాయి వసతులు ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

పరికరాలు, సరిపడా పడకలను పెంచాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ అనుమతులకు తాను చొరవ తీసుకుంటానని తెలిపారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఆప్షనల్‌గా బోధించాలని కోరారు. జపాన్‌లో తెలంగాణ నర్సులకు డిమాండ్ ఉందని అన్నారు. ఆస్పత్రుల్లో రోగులు, వైద్యుల మానిటరింగ్ కోసం యాప్‌పై అధ్యయనం చేయాలని సూచించారు. విద్యా, వైద్య రంగాలపై ప్రతి నెల మూడో వారం సమీక్ష నిర్వహించాలని వైద్యశాఖ అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు సంబంధించి లేవనెత్తిన పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నియామకాలు, బోధన సిబ్బందికి ప్రమోషన్లు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో పడకల పెంపు, ఆయా కళాశాలలకు అవసరమైన వైద్య పరికరాలు, ఖాళీల భర్తీ వీటన్నింటిపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం తెలిపారు. కేంద్ర ఆరోగ్య శాఖ నుంచి నిధులు, అనుమతులకు సంబంధించిన అంశాలుంటే వెంటనే తెలియజేయాలని, కేంద్ర మంత్రి నడ్డా, ఆ శాఖ అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ (జపాన్ భాష) ను ఒక ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని సీఎం తెలిపారు. ఈ విషయంలో మనకు మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు, వారిని పరీక్షించే వైద్యులు, ఆసుపత్రుల సమయాల పర్యవేక్షణకు ఒక యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. విద్యా, వైద్య రంగాలు ఎంతో కీలకమని, ప్రతి నెలా మూడో వారంలో ఈ రెండు శాఖలపై సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ, వైద్యారోగ్య శాఖ డైరెక్టరేట్ డాక్టర్ నరేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టానంతో సంప్రదించకుండా ప్రకటనలు చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి



అధిష్టానంతో సంప్రదించకుండా ప్రకటనలు చేయొద్దని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ సూచించారు. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ రేపు(మంగళవారం) పోలీసులకు వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 ఎన్నికల వేళ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహేష్‌గౌడ్ పనిచేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాపింగ్ చేసిందని మహేష్‌గౌడ్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

**పొంగులేటి ఏమన్నారంటే..**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ నెలాఖరులోపు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలిపారు. త్వరలో ఎన్నికల తేదీల ప్రకటన ఉంటుందని అన్నారు. సోమవారం జరిగే కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, అనంతరం సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే పొంగులేటి అధిష్టానాన్ని సంప్రదించకుండా స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా మాట్లాడతారని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ ప్రశ్నించారు. ఇప్పుడు ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు సోమవారం (జూన్ 16) విడుదలయ్యాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారులు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరైన విద్యార్థులతోపాటు మార్కులను పెంచుకోవడానికి ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాసిన వారికి కూడా ఫలితాలను వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్ బిణఎతివ.ఇఃణణ.ణనీల.తిని లేదా తీవబబీశ్రీబిబ.ఇఃణణ.ణనీల.తినిలలో విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేసి ఫలితాలను చెక్ చేసుకోవచ్చు.సబ్జెక్ట్ వైజ్ విద్యార్థుల మార్కుల వివరాలు బోర్డు అధికారులు అందుబాటులో ఉంచారు. ఈ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్షలు రాసిన విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తాజా ఫలితాల్లో ఫస్ట్ ఇయర్ లో 67.4 శాతం, సెకండ్ ఇయర్ లో 50.82 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.కాగా ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 4,12,724 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో ఫస్ట్ ఇయర్ జనరల్‌లో 2,49,204 మంది, ఒకేషనల్‌లో 17,003 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక సెకండ్ ఇయర్ జనరల్‌లో 1,34,988 మంది, ఒకేషనల్‌లో 12,402 మంది విద్యార్థులు ఉన్నారు. మే 22 నుంచి మే 29వ తేదీ వరకు రోజుకు రెండు విడతల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే.

రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తులు..

ఈ మేరకు ఇంటర్ బోర్డు అధికారులు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఫలితాలను విడుదల చేశారు. తాజా ఫలితాల్లో విద్యార్థులకు తమ మార్కుల విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకునేందుకు జూన్ 17 నుంచి జూన్ 23, 2025వ తేదీ వరకు అవకాశం ఉంటుంది. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.100 చొప్పున విద్యార్థులు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అలాగే రీవెరిఫికేషన్‌తోపాటు స్కాన్ కాఫీ పొందుకు ఒక్కో సబ్జెక్టుకు రూ.600 చెల్లించవల్సి ఉంటుంది.ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత భారీగా పెరిగినట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఫస్టియర్లో 67.4 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా.. 2024లో 63.86శాతం, 2023లో 62.58 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఇక సెకండియర్‌లో ఈ సారి 50.82 శాతం పాసైతే.. 2024లో 43.77 శాతం, 2023లో 46.06 శాతం పాసైనట్లు ఇంటర్ బోర్డు తెలిపింది.

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఫెయిలైతే ఏం చేయాలి?

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో కూడా ఫెయిల్ అయిన విద్యార్థులు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకుని మళ్లీ మరోమారు సమాధాన పత్రాలను వెరిఫై చేయవచ్చు. ఒకవేళ ఇందులోనూ ఫెయిల్ అయితే.. నిరుత్సాహ పడకుండా వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాసి చక్కగా పాస్ అవ్వొచ్చు. అప్పటి వరకు ట్యూషన్ లేదా ఇంట్లోనే ప్రిపరేషన్ సాగిస్తే తప్పక పాస్ అవుతారు. ఇక ఫస్ట్ ఇయర్ విద్యార్థులు కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయినప్పటికీ.. సెకండ్ ఇయర్ కొనసాగించవచ్చు. 2026 మార్చిలో జరిగే సెకండ్ ఇయర్ పరీక్షలతోపాటు ఫస్ట్ ఇయర్ ఫెయిలైన సబ్జెక్టులకు పరీక్షలు రాసి పాస్ కావొచ్చు. ఫెయిలైనందుకు ఎవరూ అధైర్యపడవద్దు. ఎవరో ఎగతాళి చేస్తున్నారని తొందరపడి ప్రాణాలు తీసుకోవద్దు. అలాంటి వారికి సరైన బుద్ధి చెప్పాలంటే.. మీరు 2026 మార్చిలో జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో అన్ని సబ్జెక్టులు క్లియర్ చేసి చూపించాలి. అదే నిజమైన గెలుపు..!

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.